CHAITHANYA RATHAM WEDNESDAY 1 FEBRUARY 2023 https://www.telugudesam.org/



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ఐసిసి అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్ గెలుచుకున్న భారత్ టీమ్‌కు అభినందనలు. ఆ టీమ్‌లో వైజాగ్‌కు చెందిన షబ్నం ఎండి షకిల్ సభ్యురాలిగా వుండటం గర్వకారణం. మహిళా క్రికెట్‌కు ప్రోత్సాహమందించాలి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

## తెలుగుజాతికి భరోసా



యువగళంకు సకలజన నీరాజనం
ఊరూ వాడా కలసి కదులుతున్న వైనం
దేశ రాజకీయాలలోనే సరికొత్త ఒరవడికి శ్రీకారం

తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర దేశ రాజకీయాలలో సరికొత్త ఒరవడికి నాంది పలికింది. ప్రపంచంలోనే అతి శక్తివంతమైన తెలుగుజాతి యువగళానికి బాసటగా నిలుస్తోంది. ముఖ్యంగా తెలుగుజాతికి భావి ఆశాజ్యోతిగా నిలిచిన నారా లోకేష్ సంకల్పం అందర్నీ మంత్రముగ్ధుల్ని చేస్తోంది. పేరుకే అది పాదయాత్ర అయినా ప్రతిచోటా జనజాతరను తలపిస్తోంది. యువగళంలో పాల్గొని లోకేష్ నడకలో పాదం కలిపేందుకు యువత పోటీపడుతోంది. ప్రధానంగా లోకేష్ వ్యవహార శైలి, ప్రసంగాల తీరు తెలుగుదేశం పార్టీ వైభవానికి వన్నె తెచ్చే విధంగా వున్నది. ప్రతిరోజూ యాత్ర ప్రారంభానికి ముందు సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తోంది. విద్యార్థులు, రైతులు, వృత్తిదారులు, గృహిణి, ఇలా సమాజంలో ప్రతి వర్గాన్నీ పేరు పేరునా పలకరిస్తూ లోకేశ్ ముందుకు సాగుతున్న తీరు అందర్నీ ఆకట్టుకుంటోంది. బడుగుల గొంతుకను తెలుగుదేశం పార్టీ అజండాగా మారుస్తూ, అధికారంలోకి రాగానే వారి సమస్యలు ఏవిధంగా తీర్చేదీ వారికి వివరిస్తున్నారు. ఆచరణ సాధ్యంకాని హామీలు, మోసపూరిత వాగ్దానాల జోలికి పోకుండా వాస్తవిక దృక్పథంతో లోకేష్ ఇస్తున్న హామీలు వర్తమాన రాజకీయ పరిస్థితులలో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టినట్టు అయిందని చెప్పవచ్చు. మన దేవుడు వస్తాడు, మన సమస్యలు తీరుస్తాడు అని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ను ఉద్దేశించి లోకేష్ మాట్లాడుతున్నప్పుడు ప్రజల ముఖాల్లో నూతన కాంతి గోచరిస్తోంది. లోకేష్ పాదయాత్రతో తెలుగుజాతికి కొత్త భరోసా లభించినట్టయింది.

## డైవర్షన్ పాలి 'ట్రిక్స్'

డైవర్షన్ పాలిటిక్స్, గత మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలకు ఎదురవుతున్న వినూత్న రాజకీయ క్రీడ. అధికార పార్టీని ఇరుకున పెట్టే విధంగా ఏదైనా సంఘటన చోటు చేసుకున్నప్పుడు ఈ డైవర్షన్ పాలిటిక్స్ తెరమీదకు వస్తుంది. ఇప్పటివరకు ఈ తరహా ప్రక్రియను అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు తెరమీదకు తీసుకు వచ్చేవారు. అయితే ఈ దఫా స్వయంగా ముఖ్యమంత్రి ఈ రాజకీయ మోసానికి పాల్పడ్డారు. విశాఖను పాలనా రాజధానిగా చేస్తామంటూ ఈ దఫా ఏకంగా జగన్ మోహన్ రెడ్డే ప్రకటించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి చేసిన విశాఖ ప్రస్తావన రాజకీయ లబ్ధి కోసమేనని భావించవచ్చు. వివేకా హత్య కేసు దర్యాప్తు ముమ్మరం కావటం, ఆ కేసుకు సంబంధించి ఉన్నత స్థాయి వ్యక్తుల ప్రమేయంపై ఆధారాలు లభించాయన్న వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో,

తరువాయి 2లో



## రిజర్వేషన్‌లు పునరుద్ధరిస్తాం

### బిసిల ఆత్మీయ సమావేశంలో లోకేష్ హామీ

జనాభా దామాషా ప్రకారం బీసీలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని, వైసిపి ప్రభుత్వం తగ్గించిన రిజర్వేషన్లు మళ్ళీ 34 శాతానికి పెంచుతామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెప్పారు. యువగళం 5వరోజు పాదయాత్రలో భాగంగా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి రాయల్ మహల్ హాల్‌లో మంగళవారం బీసీలతో సమావేశం నిర్వహించారు. బిసిలతో లోకేష్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ బిసిలకు చేసిన సంక్షేమంపై మంత్రులు వేణు, నారాయణ స్వామి ఛాలెంజ్ చేశారని తెలిసింది. బీసీలకు ఎవరు ఏం చేశారో చర్చించేందుకు నేను సిద్ధమని సవాల్ విసిరారు. బిసి సబ్ ప్లాన్ నిధులను పెన్షన్, అమ్మ ఒడి ఇతర సంక్షేమ కార్యక్రమాల్లో చూపించి బిసిలను ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ టీడీపీ స్థాపించడంతోనే బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది. రాళ్లు కొట్టుకుని జీవనం సాగించేందుకు వడ్డెర్లకు ఎన్టీఆర్ క్వారీలు కేటాయించారు. స్థానిక ఎన్నికల్లో బలహీన వర్గాలకు చోటు దక్కిందంటే అది టీడీపీ ప్రవేశపెట్టిన రిజర్వేషన్ల వల్లే. బలహీన వర్గాలను ఆర్థికంగా పైకి తెచ్చేందుకు టీడీపీ హయాంలో 3.5 లక్షల మందికి రుణాలిచ్చాం. 70 వేల మందికి వడ్డీలేని రుణాలిచ్చాం. అన్ని పదవుల్లోనూ బీసీలను టీడీపి ప్రోత్సహించింది. గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ అని బీసీలను జగన్ మోసం చేశారు. బీసీలకు 34 శాతం ఉన్న రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించారు అని వివరించారు. బీసీల భవిష్యత్తు మార్చడం అంటే వారికున్న రిజర్వేషన్లు తగ్గించడమా జగన్? బీసీలను ఉద్ధరించడమంటే వారికి దక్కాల్సిన 16 వేల పదవులు లేకుండా చేయడమా అని ప్రశ్నించారు.

**యువగళంలో ఉరకలేస్తున్న ఉత్సాహం**

5వ రోజు పాదయాత్ర దృశ్యాలు 16



నీకేం వైద్యం చేయాలో నాకు తెలీటం లేదయ్యా!

## అమృత్‌కాల్ ఆవిర్భావానికి కృషి



రాబోయే 25 ఏళ్లలో అభివృద్ధి చెందిన భారతదేశాన్ని దాని గత వైభవానికి అనుసంధానమయ్యేలా ఆధునికతతో ప్రతి అధ్యాయం బంగారుమయంగా తీర్చిదిద్దడంలో తమ వంతు కృషి చేయాలని ప్రజలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరారు. మంగళవారం బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా

తరువాయి 2లో

చైతన్యరథం

## యువగళం-జనవాణి
# 5వ రోజు
## 31-01-2023




**బి.టెక్ చదివిన తమ్ముడు సపోటాలు అమ్ముతున్నాడు, సిగ్గుందా జగన్ రెడ్డీ?**

కమ్మనపల్లె, బైరెడ్డిపల్లి మండలం, పలమనేరు నియోజకవర్గం (చిత్తూరుజిల్లా)

ఈరోజు కృష్ణాపురం టోల్ గేట్ వద్ద క్యాంప్ సైట్ నుంచి 5వరోజు పాదయాత్ర ప్రారంభించాను. బైరెడ్డిపల్లి మండలం దేవదొడ్డి శివార్లలో వరినాట్లు వేస్తున్న మహిళా వ్యవసాయ కూలీలను పలకరించాను. సరస్వతి అనే అక్క మాట్లాడుతూ... పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, గ్యాస్ ధరల భారం మోయలేక గ్యాస్ సిలెండర్ నుంచి కట్టెల పొయ్యికి మారామని, రైతులు కూడా వ్యవసాయం లాభసాటిగా లేక కూలీ రేట్లు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రమీల అనే మరో చెల్లి మాట్లాడుతూ, వానొస్తే తమ ఇల్లు కారిపోతూ చెరువులా మారుతోందని, ఇంటికోసం అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా పట్టించుకకోలేదని వాపోయింది. సంక్షేమ పథకాల అమలులో కులం చూడం, మతం చూడం అంటూ దీర్ఘాలు తీస్తూ ఇప్పటికీ మాయమాటలు చెబుతున్నావు కదా ముఖ్యమంత్రీ...ప్రమీలకు ఎందుకు ఇల్లు ఇవ్వలేదో సమాధానం చెప్పగలవా?

కస్తూరినగర్ లో రోడ్డుపక్కన సపోటాలు అమ్ముకుంటున్న సుబ్రహ్మణ్యం అనే చిరువ్యాపారిని కలిశాను. ఇంటిల్లపాది కలిసి ఈ వ్యాపారం చేస్తే రోజుకు రూ.500 వస్తాయి. ఏడాది క్రితం బి.టెక్ పూర్తిచేసిన తన కొడుక్కి ఉద్యోగం రాకపోవడంతో తమతోనే వచ్చి సపోటాలు అమ్ముతున్నాడని ఆవేదన చెందాడు. నీ ఏలుబడిలో బి.టెక్ చదివిన కుర్రాడు సపోటాలు అమ్ముతున్నాడంటే సిగ్గనిపించడం లేదా జగన్ మోహన్ రెడ్డీ?

బైరెడ్డిపల్లిలో బిసి సోదరులను కలిశాను. కుమ్మరి సంక్షేమసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులివెందుల వెంకటేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఏచెరువులు, కుంటల్లోనైనా ఉచితంగా తవ్వుకుని వృత్తిపని చేసుకునేలా 1971లో జిఓ నెం.1076 ద్వారా హక్కు కల్పించారని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక మట్టిని వైసిపినేతలు అక్రమంగా తవ్వుకొని సొమ్ము చేసుకొంటూ తమను రానీయడం లేదని చెప్పారు. బిసి సంక్షేమం అంటే కులవృత్తులు చేసుకుంటూ బతుకుబండిలాగే బిసి సోదరుల పొట్టగొట్టడమేనా మిస్టర్ సీఎం?

కొమ్మరిమడుగులో చిన్నరామప్ప అనే 80ఏళ్ల తాతను కలిశాను. తనకు పెన్షన్ ఇవ్వడం లేదని. వాలంటీర్ ను అడిగితే నీకు దిక్కున్నచోట చెప్పుకో పో అంటున్నారని కన్నీళ్ల పర్యంతమయ్యారు. ఇదివరకెన్నడూ లేనివిధంగా వైసిపి వాళ్ల దౌర్జన్యం ఎక్కువైందని, ఇంతటి అరాచకం తన జీవితంలో చూడలేదన్నాడు. మిస్టర్ సీఎం...పరిపాలన ప్రజలకు చేరువ చేయడమంటే వాలంటీర్లతో బెదిరించడమా? చినరామప్ప తాతలాంటి లక్షలాదిమంది పండుటాకుల కన్నీటి ప్రవాహంలో నీ నియంత ప్రభుత్వం త్వరలో కొట్టుకుపోవడం ఖాయం.

Yours
Nara Lokesh

# కురుబలకోసం మినీ గోకులాలు
– లోకేష్

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కురుబల ఉపాధి కోసం ఉపాధి హామీ అనుసంధానించి మినీ గోకులాలు నిర్మిస్తామని తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. యువగళం 5వరోజు పాదయాత్రలో భాగంగా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లిలో కురుబలతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కురుబల కులదైవం కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వ ఖర్చులతో కనక దాసు జయంతి పండుగ నిర్వహిస్తాం. బీరప్ప ఆలయం అభివృద్ధి, నిర్మాణం కోసం ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. కురుబలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడం జగన్ రెడ్డి ఓర్చుకోలేకపోతున్నాడని లోకేష్ అన్నారు. టిడిపి హయాంలో 90 శాతం సబ్సిడీ తో 10 లక్షల వరకూ రుణాలు ఇచ్చాం. వైసీపీ నాయకులు తమకేం చేశారని కురుబలు గట్టిగా నిలదీయాలని కోరారు.

**టిడిపి హయాంలో కురుబలకు పెద్దపీట**

టీడీపీ పాలనలో కురుబల సంక్షేమానికి పెద్దపీట వేశాం. కురుబలు కొంతమేరైనా అభివృద్ధి చెందారంటే అది టీడీపీ ఇచ్చిన ప్రోత్సాహమే తప్ప, వైసీపీ ప్రభుత్వం కురుబల అభివృద్ధికి పైసా ఖర్చు చేయలేదు. కురుబలకు ప్రత్యేక కార్పొరేషన్ పెట్టి కురుబ సామాజికవర్గ అభివృద్ధికి చేయూతనిచ్చాం. ఏపీలోని బీసీలకు పూర్తి స్వాతంత్ర్యం 1983లో ఎన్టీఆర్ విజయంతో వచ్చింది. బీసీలకు స్థానిక సంస్థల్లో అవకాశాలిచ్చేందుకు 20శాతం రిజర్వేషన్ ను ఎన్టీఆర్ ఇచ్చారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక బీసీలకు రిజర్వేషన్ శాతాన్ని 34శాతానికి పెంచితే, జగన్మోహన్ రెడ్డి 24శాతానికి తగ్గించారు. దీనివల్ల 16,000మంది బీసీలు స్థానిక సంస్థల్లో అవకాశాలు కల్పోయారు. ఈ విషయాన్ని బీసీశాఖ మంత్రే స్వయంగా చెప్పాడు. వైసీపీ పాలనలో ఇప్పటి వరకు 2,650మందిపై అక్రమ కేసులు పెట్టారు. బిసిలు ఎందుకు వైసిపితో ఉండాలి? రిజర్వేషన్ తగ్గించారనా? బీసీ కార్పొరేషన్లను భ్రష్టుపట్టించారనా? బీసీలకు కార్పొరేషన్ల ద్వారా ఒక్క లోన్ కూడా ఇవ్వనందుకా? సమాధానం చెప్పాలి. ఒక్క ఛాన్స్ అని కాళ్లు పట్టుకుని గెలిచిన ముఖ్యమంత్రి జగన్ బీసీలకు ఈ 3.8సంవత్సరాల్లో ఏం చేశారో చెప్పాలి. వచ్చే ఎన్నికల్లో ఓట్ల కోసం వైసీపీ నాయకులు వస్తే మాకు ఏం చేశారని బీసీలంతా నిలదీయాలి. ఇటువంటి ప్రభుత్వాన్ని గద్దె దించడంలో కురుబలు చేయిచేయి కలపాలని లోకేష్ పిలుపునిచ్చారు.

# డైవర్షన్ పాలి 'ట్రిక్స్'

(మొదటిపేజి తరువాయి)

రాజకీయ వర్గాల్లో చర్చను విశాఖ రాజధాని వైపు మరల్చాలనేది అధికార పార్టీ నాయకుల వ్యూహంగా కానవస్తోంది. ఎందుకంటే అమరావతి రాజధానిపై ఇప్పటికే ఉన్నత న్యాయస్థానం స్పష్టమైన తీర్పు ఇచ్చింది. ఆ తీర్పు అమలులో వుండగానే సాక్షాత్తు ముఖ్యమంత్రి ఈ విధంగా ప్రకటన చేయటం, ఆ పార్టీ అనివార్య స్థితిని సూచిస్తోంది. డైవర్షన్ పాలిటిక్స్‌లో అధికార పార్టీ నాయకులు ఎంత సమర్థులైనప్పటికీ ఈ దఫా ప్రజల ముందు అభాసు పాలు కాక తప్పదు. సామాన్య ప్రజానీకం సైతం ఈ డైవర్షన్ పాలిటిక్స్‌లో మర్మం అర్థం చేసుకునే విధంగా చైతన్యవంతులు అయ్యారు.

# అమృత్‌కాల్ ఆవిర్భావానికి కృషి

(మొదటిపేజి తరువాయి)

పార్లమెంటు ఉభయ సభలనుద్దేశించి ఆమె తన మొదటి ప్రసంగంలో, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం అభివర్ణించిన 'అమృత్ కాల్' భారతదేశాన్ని నిర్మించాల్సిన సమయమని అన్నారు. 'ఆత్మనిర్భర్' (స్వయం ఆధారపడటం) వల్ల దాని మానవతా బాధ్యతలను కూడా నెరవేరుతుందని పేర్కొన్నారు. "ఇది పేదరికం లేని సంపన్న మధ్యతరగతి, యువత, మహిళలు దేశానికి మార్గదర్శకత్వం వహించే భారతదేశం అవుతుం"దని రాష్ట్రపతి అన్నారు. రాష్ట్రపతిగా పార్లమెంటు ఉభయ సభల సుద్దేశించి ముర్ము ప్రసంగించడం ఇదే మొదటిసారి. దాదాపు తొమ్మిదేళ్ల ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంలో, దేశం చాలా సానుకూల మార్పులను చూసిందని ఆమె అన్నారు. ప్రతి భారతీయుడి ఆత్మవిశ్వాసం దాని గరిష్ట స్థాయికి చేరుకోవడం అతిపెద్ద మార్పని ఆమె చెప్పారు. భారతదేశాన్ని చూసే విధానాన్ని మార్చిందన్నారు. "భారతదేశం తన సమస్యలను పరిష్కరించడానికి ఇతరులపై ఆధారపడుతుండే దశనుంచి ఇప్పుడు ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి కృషిచేస్తోందని అన్నారు. "దశాబ్దాలుగా ప్రజలకు కనీస సౌకర్యాలు లేవు, సమాజం దీర్ఘకాలంగా కోరుకునే ఆధునిక మౌలిక సదుపాయాలు దేశవ్యాప్తంగా నిర్మితమవుతున్నా"అని రాష్ట్రపతి అన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో డిజిటల్ నెట్‌వర్క్ విస్తరణ, అవినీతిని అరికట్టడాన్ని ఆమె ఉదహరించారు. భారతదేశంలో ఇప్పుడు స్థిరమైన, నిర్భయమైన, నిర్ణయాత్మకమైన, పెద్ద కలలను నెరవేర్చడానికి పనిచేసే ప్రభుత్వం ఉందని, ఇది నిజాయితీని గౌరవించే, పేదల సమస్యలను పరిష్కరించడానికి, వారికి శాశ్వతంగా సాధికారత కల్పించడానికి పనిచేసే ప్రభుత్వమని ఆమె అన్నారు. "సమాజంలోని అణగారిన వర్గాల ఆకాంక్షలను ప్రభుత్వం నెరవేర్చిం"దని రాష్ట్రపతి అన్నారు.

# కీలకపదవులన్నీ జగన్ సామాజికవర్గానికే!

56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని డప్పాలు కొట్టుకుంటున్నారు. కనీసం కార్పొరేషన్ చైర్మన్లు కూర్చోవడానికి కుర్చీ కూడా లేదు. ఈ కార్పొరేషన్ల ద్వారా ఒక్కరికైనా రుణం వచ్చిందా? అని లోకేష్ ప్రశ్నించారు. 26 మంది బీసీ సోదరులను హత్య చేశారు. 2,650 మంది బీసీలపై అక్రమంగా కేసులు పెట్టారు. వెయ్యి మంది సలహాదారులుంటే అంతా ఆయన సామాజిక వర్గమే. ప్యాలెస్ లో సొంత సామాజిక వర్గాన్ని పెట్టుకుని, ప్యాలెస్ గేటు దగ్గరు బీసీలను ఉంచుతున్నాడు. 12 యూనివర్సిటీల్లో 10 యూనివర్సిటీల వీసీలు ఆయన సామాజిక వర్గం వారే. అసలు బీసీలు జగన్ ను ఎందుకు నమ్మాలి? ఆదరణ -2 పథకం ద్వారా బీసీలకు ఇచ్చేందుకు కొనుగోలు చేసిన పరికరాలు గోడౌన్లలో తుప్పు పట్టిపోతున్నాయి. మీరు కట్టిన 10 శాతం సొమ్ము వెనక్కి ఇవ్వలేదు.

**బిసిలపై అక్రమ కేసులు మాఫీచేస్తాం !**

స్థానికులు కోరిన విధంగా బైరెడ్డిపల్లిలో జూనియర్, వి.కోటలో డిగ్రీ కాలేజీని నిర్మిస్తాం. అందరికీ ఇచ్చే పెన్షన్లు కూడా బీసీల అభివృద్ధిలో చూపిస్తున్నారు. 45 ఏళ్లకే బీసీ మహిళలకు పెన్షన్ అని హామీ ఇచ్చారు. నిజంగా ఇస్తారని మహిళలు నమ్మితే చివరికి మాట తప్పాడు. బీసీలకు పెన్షన్ల పెంపు విషయంలో నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. బీసీ కమ్యూనిటీ హాల్లు మంజూరు చేసింది కూడా టీడీపీ ప్రభుత్వమే. బీసీల పవరేంటో ఈ సీఎంకు చూపించాలి. వ్యవసాయం, పాడి, పట్టు, చేనేత రంగాలు సంక్షోభంలో ఉన్నాయి. బీసీలపై ఈ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను అధికారంలోకి రాగానే మాఫీ చేస్తాం.

**జగన్ పాలనలో ఎటువంటి ప్రోత్సాహం లేదు: బిసి నేతల ఆవేదన**

బిసిల ఆత్మీయ సమావేశంలో పలువురు బిసి ప్రముఖులు మాట్లాడుతూ జగన్ పాలనలో బీసీలకు నిధులు లేవు, ఉద్యోగాలు లేవు. వైసిపి ప్రభుత్వంలో కుల వృత్తులు చేసుకునే వారికి ఎటువంటి ప్రోత్సాహం లేదు. కుమ్మరి కులానికి ఎటువంటి సబ్సిడీ ఇవ్వడం లేదు, పనిముట్లు కూడా ఇవ్వడం లేదు. బీసీలను ఉద్ధరిస్తారని నమ్మి వైసిపి కి ఓటు వేసి మోసపోయాం. బీసీ కళాకారులను ఆదుకోవాలి. బీసీలకు జగన్ తగ్గించిన రిజర్వేషన్లు తిరిగి పునరుద్ధరించాలి. వైసిపి పాలనలో చేతి వృత్తులు అంతరించిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు.

**కుమ్మరులను వైసీపీ నేతలు మట్టి తవ్వుకోనివ్వడం లేదు: పులివెందుల వెంకటేష్**

ఏ చెరువు, కుంటల్లోనైనా మట్టిని ఉచితంగా తీసుకునేలా 1971లో నీలం సంజీవయ్య జీవో నెంబర్ 1076 ద్వారా హక్కులు కల్పించింది. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక వైసీపీ నేతలు అక్రమంగా మట్టి తవ్వుకుంటూ మమ్మల్ని మట్టి తవ్వుకోవనివ్వడం లేదు. కుమ్మరులకు విద్యుత్ సబ్సిడీని రద్దు చేసింది. తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వడం లేదు.

**గోల్డ్, సిల్వర్ తయారు చేసేందుకు యంత్రాలను ఇవ్వాలి : బి.మునిరత్నాచారి**

గోల్డ్, సిల్వర్ ను తయారు చేసేందుకు అసరమైన యంత్రాలను ఈ ప్రభుత్వం ఇవ్వడం లేదు. మేము స్వంతంగా కొనుగోలు చేసేందుకు రుణాలు కూడా ఇవ్వడం లేదు. టీడీపీ హయాంలో ఆదరణ కింద నాకు రూ.50 వేల రుణం వచ్చింది. పనిముట్లు వచ్చే సమయానికి ప్రభుత్వం మారింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/



విశాఖపట్నం రాజధాని అని జగన్ ఢిల్లీలో చెప్పడం కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమే. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఇలా ఎలా మాట్లాడతారు. ఈ ప్రకటనపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. - కూన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే

## తాగునీటిని తక్షణమే విడుదల చేయాలి : అక్కేన



కురుపాం నియోజకవర్గ గరుగుబిల్లి మండలం ఖడ్గవలస కూడలిలో తోటపల్లి ప్రాజెక్టు నుంచి పాత కుడి ఎడమ కాలువలకు రబీ పంటలకు సాగునీరు,తాగునీరు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ గరుగుబిల్లి మండల టీడీపీ అధ్యక్షుడు అక్కేన. మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి శాసన మండల సభ్యులు శత్రుచర్ల విజయరామరాజు మాట్లాడుతూ 2019 నుంచి పాత కుడి ఎడమ కాలువలు ఆధునికీకరణ పేరుతో నీటిని విడిచి పెట్టకుండా ఈ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని తక్షణమే పనులైన పూర్తి చేయండి లేదా సాగునీరైనా విడిచిపెట్టండి అని డిమాండ్ చేశారు. టీడిపి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి టీ జగదీశ్వరి మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చెప్పుకొని రైతు దగా ప్రభుత్వంగా మారిందని ఎద్దేవా చేశారు. రైతులకు వెంటనే పంటలుసాగు చేసుకునేందుకు నీటిని విడుదల చేయాలని లేకపోతే పోరాటం చేస్తూనే ఉంటామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఎం పురుషోత్తమ నాయుడు, అరకు జిల్లా టీడీపీ కార్యదర్శి ఎం బి విజయ అంకుశం, అంబటి రాంబాబు, నంగి రెడ్డి మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహం వద్ద ముడసరలోవ పార్కు , పూర్ణ మార్కెట్ ప్రైవేటు పరం విజయ్‌సాయిరెడ్డి అనుచరులకు కట్టబెట్టడంపై పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, నియోజక వర్గ ఇన్ చార్జ్ లు , రాష్ట్ర కమిటీ నాయకులు, కార్పొరేటర్స్, జిల్లా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



నియోజకవర్గానికి చెందిన క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్, బూత్ ఇంచార్జ్‌లతో గ్రామ/వార్డు కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుతో అశోక్ బంగ్లా లో (31.01.2023) ట్రైనింగ్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. జోన్-1 కో ఆర్డినేటర్ విమలారాణి ట్రైనింగ్ ఇచ్చారు.

# కైగల్ జలాశయాన్ని సందర్శించిన యువనేత



**- టీడిపి హయాంలో నిధులిస్తే వైసిపి నిర్వీర్యంచేసింది**
**- దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రాజెక్టులపై లేదన్న లోకేష్**

పలమనేరు: బైరెడ్డిపల్లి, వి.కోట మండలాల దాహార్తిని తీర్చే కైగల్ జలాశయాన్ని యువనేత లోకేష్ సందర్శించారు. కైగల్ గ్రామంలో 2019 ఫిబ్రవరి 21న టిడిపి హయాంలో జలాశయానికి శిలాఫలకం వేశారు. ఇక్కడి ప్రజల ప్రజల దాహార్తిని దాహార్తిని తీర్చేందుకు టిడిపి హయాంలో నిధులు కేటాయించి భూ సేకరణ చేశామని, కానీ ఈ ప్రభుత్వం వచ్చాక నిర్వీర్యం చేసిందని లోకేష్ తెలిపారు. ప్రజల దాహార్తిని తీర్చాలన్న ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. 3 నెలల్లో పూర్తి కావాల్సిన ప్రజాక్టు 3 ఏళ్ల 8 నెలలు అయినా ఎందుకు పూర్తి చేయలేదు? అందుకు సైకో పోవాలి - సైకిల్ రావాలి అంటున్నాం. ప్రజలకు నీళ్లు ఇచ్చే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉండదు కానీ. కనిపిస్తే కొండలనైనా మింగేస్తారు. అభివృద్ధి అంటే ఏంటో ఈ ప్రభుత్వానికి తెలీదు. మద్యం వాళ్ల చేతిలోనే పెట్టుకున్నారు. కల్తీ మద్యాన్ని సీసాల్లో నింపి వాళ్లే విక్రయిస్తున్నారు. సాయంత్రం 6 గంటల తర్వాత వాళ్లే బ్లాక్ లో అమ్ముతారు. ఉద్యోగాల పేరుతో యువతను మోసగించారు. మైసూర్ బోండాలో మైసూర్ ఉండదు..జగన్ రెడ్డి విడుదల చేసిన జాబ్ కేలండర్ లో జాబులు ఉండవు. సజ్జల రామకృష్ణారెడ్డి సలహాదారుగా ఉంటూ ప్రజలు కట్టే పన్నులతో నెలకు రూ.3 లక్షలు జీతంగా తీసుకుంటున్నాడు. అమరరాజా కంపెనీని మేమే పొమ్మన్నామని నిస్సిగ్గుగా చెప్తున్నాడు. ఆ కంపెనీ తెలంగాణలో ఇప్పుడు రూ.9,500 కోట్లతో పెట్టుబడి పెడుతోంది. ఉద్యోగాలు ఎక్కడని ప్రశ్నించిన యువతను కేసులు పెట్టి లోపల వేస్తున్నారు. అత్యాచారాలు చేసిన వాళ్లు, కల్తీ మద్యం అమ్మిన వాళ్లు, గంజాయి సరఫరా చేసే వాళ్లు బయట తిరుగుతున్నారు. యువతలో భరోసా నింపేందుకే యువగళం పాదయాత్ర. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి జగన్మోహన్ రెడ్డిని శాశ్వతంగా తాడేపల్లి ప్యాలెస్ కు పరిమితం చేస్తామని లోకేష్ పేర్కొన్నారు.

# లోకేష్ ఎదుట అరటి రైతుల ఆవేదన



**- ఎకరాకు 2 లక్షల నష్టం వస్తోంది**
**- కిలో రూ.15 ధర కూడా రావడంలేదు**

పలమనేరు: యువగళం 5వరోజు పాదయాత్రలో భాగంగా యువనేత లోకేష్ పలమనేరు నియోజకవర్గం కొమ్మరమడుగులో అరటిరైతులను కలిసి వారి కష్టాలను తెలుసుకున్నారు. అరటి రైతులు తిప్పయ్య, శివరాజ్, నాగ రాజు, కుషాల్ కుమార్ తో మాట్లాడారు. ఎకరానికి మూడున్నర లక్షల పెట్టుబడి అవుతుంది. ఎరువులు, కూలీలు, విత్తనం ధర భారీగా పెరిగింది. ఎకరం పంట అమ్మితే లక్షన్నర మాత్రమే వచ్చింది. సుమారుగా 2 లక్షలు నష్టపోయాం. కిలో కి 15 రూపాయిలు రేటు రావడం కష్టంగా మారిందని వాపోయారు. పెట్టుబడి ఖర్చు తగ్గి, మంచి రేటు వస్తే తప్ప అరటి రైతులు కోలుకునే పరిస్థితి లేదని చెప్పారు. లోకేష్ స్పందిస్తూ... మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం జరిగేలా పోరాడతానని భరోసా ఇచ్చారు. అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. గిట్టు బాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అరటి రైతుల సమస్యల పై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



కావవరం ఇళ్ల పట్టాల విషయంలో తాను అడ్డుకుంటున్నానని, కోర్టుకు వెళ్లానని వైసిపి చేస్తున్న ప్రచారం అసత్యం. ఎదుట వారిపై బురదచల్లడం మానుకోకుంటే ప్రజలే బుద్ధి చెబుతారు.
-నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే

## జయమంగళ కారు ప్రమాదంపై పోలీసులు విచారణ చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ కారు ప్రమాద ఘటనపై పోలీసులు తక్షణమే పూర్తి విచారణ జరిపి, ఢీకొట్టిన వ్యాన్‌ను గుర్తించాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. కైకలూరు టీడీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆలపాడులో జయమంగళకు జరిగిన ప్రమాదం యాదృశ్చికం కాదని ఉద్దేశపూర్వకంగా జరిగినట్టు ఉందని ఆరోపించారు. ఆ ప్రాంతంలో రహదారిలో గోతులు ఉన్నప్పటికీ బొలెరా వాహనం వేగంగా రావడం అనుమానాలకు తావిస్తుందన్నారు. ప్రజల్లో తమ నాయకుడికి ఉన్న ఆదరణ చూసి ఓర్వలేకే ఉద్దేశపూర్వకంగానే ఈ ఘటనకు పాల్పడ్డారని పోలీసులు విచారణ చేసి శిక్షించాలని కోరారు. రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పీజేఎస్ మాల్యాద్రి, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ జానీ, జేసీ సంఘ నాయకులు ఆగోల్లు బలేస్వామి, గంగుల ఏసురాజు పాల్గొన్నారు.

## జాతిపితకు ముద్దరబోయిన నివాళి



నూజివీడు టీడిపి కార్యాలయంలో మహాత్ముడికి నివాళలర్పిస్తున్న ముద్దరబోయిన, పార్టీ కార్యకర్తలు

జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని టీడిపి నూజివీడు నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించారు. పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకుడు బొడ్డు వేణుగోపాలరావు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. టీడీపీ నూజివీడు మండల అధ్యక్షుడు ముసునూరు రాజా, మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్‌ఇబ్రహీమ్, టీడీపీ నాయకులు తాళం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కైకలూరులో గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొమ్మనబోయిన విజయలక్ష్మి, రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పీజేఎస్ మాల్యాద్రి, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు కేకే బాబు, టీడీపీ నాయకులు వేముపల్లి కారుణ్యా, బంకపల్లి భాస్కరరావు, గంగుల ఏసురాజు, లిక్కంశెట్టి మోహన్, చెక్కా పూర్ణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కైకలూరులో గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొమ్మనబోయిన విజయలక్ష్మి, రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పీజేఎస్ మాల్యాద్రి, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు కేకే బాబు, టీడీపీ నాయకులు వేముపల్లి కారుణ్యా, బంకపల్లి భాస్కరరావు, గంగుల ఏసురాజు, లిక్కంశెట్టి మోహన్, చెక్కా పూర్ణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ముసునూరు మండల పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్డీ జీప సత్యనారాయణ, సూపరింటెండెంట్ కె.సాయిరాము గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే జీవో1

- నోటికి నల్లగుడ్డలు కట్టి నిరసన వ్యక్తం చేసిన నేతలు
- చీకటి జీవో రద్దు చేసే వరకు పోరాటం ఆగదు



జాంపేట గాంధీజీ విగ్రహం వద్ద నిరసన

ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులను హరిస్తూ ప్రతిపక్షాల గొంతుకలను నొక్కేందుకు వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెం.1ని తక్షణమే రద్దు చేయాలని వివిధ పార్టీల నేతలు, జీవో రద్దు పోరాట కమిటీ డిమాండ్ చేసింది. గాంధీజి వర్ధంతి సందర్భంగా పోరాట కమిటీ కన్వీనర్, ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు పిలుపుమేరకు రాజమహేంద్రవరంలో జాంపేట మహాత్మాగాంధీ విగ్రహం వద్ద టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, జనసేన జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్, కాంగ్రెస్ పార్టీ రూరల్ ఇన్‌చార్జి బాలేపల్లి మురళీధర్, సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, సీపీఎం సీనియర్ నాయకులు టీఎస్ ప్రకాష్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు కాశి నవీన్‌కుమార్, వాసిరెడ్డి రాంబాబు తదితరులు నోటికి నల్లగుడ్డలు కట్టుకుని ప్రభుత్వ వైఖరికి నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ ప్రభుత్వ తీసుకువచ్చిన జీవో నెం.1 కేవలం ప్రతిపక్షాలకే వర్తిస్తుందా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య సంరక్షణ కోసం ప్రతిపక్ష పార్టీ నాయకులు పాదయాత్ర చేస్తుంటే వారికి నిరంతరం అడ్డంకులు సృష్టిస్తున్నారని, వైసీపీ నాయకులు మాత్రం రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ వారి సమావేశాలు నిర్వహించుకుంటున్నారని, ఇది సీఎంకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. చీకటి జీవో రద్దు చేసే వరకు పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పూర్ణిమరాజు, టీడీపీ నాయకురాలు రెడ్డి మణి, సీపీఐఎంఎల్ న్యూడెమాక్రసీ నేతలు జోజి, ఏవీ రమణ, సీపీఐ నగర కార్యదర్శి వి.కొండలరావు, ఏఐఎస్ఎఫ్ సునీల్, ఎస్ఎఫ్ఐ రాజా, మజ్జి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనకు స్వస్తి పలికేందుకు ప్రజలు సిద్ధం



లోకేష్ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ రాష్ట్రంలో జరుపుతున్న యువగళం పాదయాత్రకు అ పూర్వ ప్రజాదరణ లభించిందని చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ తెలిపారు. పాతూరులోని ఆయన నివాస వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు ప్రజలకు నచ్చకపోవడంతో ఆ పాలనకు స్వస్థి పలకాలని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని అన్నారు. కుప్పంలో యువగళం పేరుతో లోకేశ్ చేపట్టిన పాదయాత్రలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు పాల్గొన్నారు. లోకేశ్‌తో కలసి పాదయాత్రలో పాల్గొని పలు అంశాలపై మాట్లాడామన్నారు. ముఖ్యంగా వైసీపీ పాలనలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రవి, జంగారెడ్డిగూడెం మండల బీసీ సెల్ అధ్యక్షుడు బూసి సత్యనారాయణరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధికారప్రతినిధి తాళ్లూరు వెంకటేశ్వరరావు, పి.విజయ్ పాల్గొన్నారు.నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతంగా పూర్తి కావాలని కోరుతూ టీడీపీ నాయకులు విజయరాయిలోని శ్రీరామలింగేశ్వరస్వామిని వేడుకున్నారు.

## రాక్షస పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు త్వరలో విముక్తి: గొల్లపల్లి సూర్యారావు

రాష్ట్ర ప్రజలకు రాక్షస పాలన నుంచి త్వరలో విముక్తి కలుగుతుందని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. చింతలపల్లిలో గ్రామశాఖ అధ్యక్షుడు పిప్పళ్ల రాము ఆధ్వర్యంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో గొల్లపల్లి, మాజీ డిప్యూటీ స్పీకరు ఏవీ సూర్యనారాయణరాజు, పార్టీ పరిశీలకుడు చిటికెల రామ్మోహనరావు పాల్గొని 850 గృహాలను సందర్శించి ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. వైసిపి పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నిత్యావసరాల ధరలు ఆకాశాలన్నంటాయని, పనిచేసేందుకు కూలీ కూడా దొరకని పరిస్థితులు ఏర్పడ్డాయని వాపోయారు. దంతులూరి రామకృష్ణంరాజు, ఎంపీటీ కేతా శ్రీను, మంగెన భూదేవి, అల్లూరి గోపాల్‌బాబు, పీఎస్ఎన్ రాజు, గుబ్బల శ్రీనివాస్, చాగంటి స్వామి, బందెల పద్మ, మోకా పార్వతి, కడలి పద్మ, కుడుపూడి సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ఆరు నెలలుగా ఆయిల్ సబ్సిడీ లేదు



మత్స్యకారులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

ఆరునెలలుగా డీజిల్ ఆయిల్‌కు చెల్లించాల్సిన సబ్సిడీ చెల్లించకుండా వైసీపీ ప్రభుత్వం మత్స్యకారుల ఉసురు పోసుకొంటుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ఆరోపించారు. ఉప్పాడలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇటీవల మత్స్యకారులు చాలా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సబ్సిడీ కోసం మత్స్యకారులకు ఇచ్చిన కార్డులను వేరే బంక్‌కు తీసుకెళ్లి సగానికి అమ్ముకొనే పరిస్థితిని వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆరోపించారు. మూడున్నరేళ్లలో మత్స్యకారులకు కూసింత కూడా సాయం చేయలేదని వర్మ విమర్శించారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు నారా లోకేశ్ పాదయాత్రతో ముందుకువస్తున్నారని, రాబోయేరోజుల్లో టీడీపీ అధికారంలోకి రాగానే ఆర్థికంగా బలోపేతం చేస్తారన్నారు. టీడీపీ కొత్తపల్లి మండలాధ్యక్షుడు అనిశెట్టి సత్యానందరెడ్డి, మత్స్యకార నాయకులు సూరాడరాజు, చోడిపల్లి ప్రసాద్, సూరాడ నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



లోకేశ్ పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసిపి నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా పాదయాత్ర నిరాటంకంగా సాగుతుంది.

– ఆలపాటి రాజేంద్రప్రసాద్, టిడిపి తెనాలి ఇన్‌చార్జి

# కౌలు లేక కష్టాలు

## రాజధాని రైతులపై ప్రభుత్వ కక్షసాధింపు చర్యలు

రాజధానికి భూములిచ్చిన పాపానికి రైతులు ఆకలితో అల్లాడుతున్నారు. జీవనాధారం కోల్పోయి, ఉపాధి కరువై సతమతమవుతున్న రైతులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన కౌలు ఇవ్వకుండా పొట్ట కొడుతోంది. మూడు వేల మందికి పైగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వంలో చట్టబద్ధమైన ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ బాధిత రైతాంగానికి కుంటి సాకులతో కౌలు నిలిపివేసింది. కేవలం కక్షసాధింపు చర్యల్లో భాగంగానే రాజధాని రైతులకు కౌలు నిలిపివేశారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వం రాజధానికి భూముల సమీకరణలో భాగంగా 29 గ్రామాలను ల్యాండ్ పూలింగ్‌కు ఎంపిక చేసింది. ఆయా గ్రామాల్లో 33 వేల ఎకరాలను సమీకరించింది. జరీబు భూములకు ఏడాదికి రూ.50 వేలు, మెట్ట భూములకు రూ.30 వేల చొప్పున కౌలు ఇచ్చేలా ఒప్పంద కుదుర్చుకుంది. ఏటా రూ.3 వేల చొప్పున పెంచేలా ఒప్పందం చేసుకుంది. అయితే, 29 గ్రామాల పరిధిలో 2,300 ఎకరాలు అసైన్డ్ భూములు ఉన్నాయంటూ వైసీపీ ప్రభుత్వం కౌలు నిలిపివేసింది. గడిచిన ఏడేళ్లుగా కౌలు ఇస్తూ, ఈ ఏడాది మాత్రం అసైన్డ్ నెపంతో కౌలు నిలిపివేయడాన్ని రైతులు ప్రభుత్వ కక్షసాధింపు చర్యగా పేర్కొంటున్నారు.



కౌలు డబ్బు కోసం నినాదాలు చేస్తున్న అమరావతి రైతులు

**వివిధ కేటగిరీలుగా..**

1954కి ముందు మిలటరీలో పనిచేసిన వారికి ప్రభుత్వం భూములు కేటాయించింది. ఆ భూములు పొందిన కుటుంబాలు ఆ తర్వాత కాలంలో విక్రయించగా, అనేకమంది చిన్న, సన్నకారు రైతులు కొనుగోలు చేశారు. 2007 వరకు ఆయా భూముల రిజిస్ట్రేషన్లు సజావుగా సాగాయి. ఆ తర్వాత అసైన్డ్ భూములు అంటూ రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో రైతులు హైకోర్టును ఆశ్రయించారు. అయినప్పటికీ రైతులకు బ్యాంకు రుణాలు, పాస్ పుస్తకాలు వంటివి మంజూరయ్యాయి. ఈ వివాదం హైకోర్టులో నడుస్తుండగా, రాష్ట్ర విభజన, రాజధాని ఏర్పాటు వంటి పరిణామాలు జరిగాయి. ల్యాండ్ పూలింగ్‌కు కేసులు అడ్డుగా ఉండటంతో ప్రభుత్వం ఉపసంహరించుకోవాల్సిందిగా సూచించింది. ఆ భూములకు పట్టా ప్యాకేజీ, కౌలు ఇస్తామని హామీ ఇవ్వడంతో రైతులు కేసులు ఉపసంహరించుకున్నారు. ప్రభుత్వం ఆయా భూములను వివిధ కేటగిరీలుగా విభజించి సమీకరించింది. ఒకటో కేటగిరీలో 52 మంది రైతులకు సంబంధించిన 72.73 ఎకరాలు, రెండో కేటగిరీలో 1,145 మంది రైతులకు సంబంధించి 1,409.25 ఎకరాలు, మూడో కేటగిరీలో 980 మంది రైతులకు సంబంధించి 588 ఎకరాలు, ఐదో కేటగిరీలో 295 మంది రైతులకు సంబంధించి 237.61 ఎకరాలు ఉన్నాయి. మొత్తం 3,139 మంది రైతులకు సంబంధించి 2,300 ఎకరాలను సమీకరించింది.

**జూన్ నుంచి ఇంతే..**

వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాజధానిపై విషం కక్కుతూ రైతులను ఇబ్బంది పెడుతోందనే విమర్శలు వస్తున్నాయి. రాజధానిలో అసైన్డ్ భూములు ఉన్నాయని, అందులో అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయంటూ ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశించింది. సీఐడీ విచారణను సాకుగా చూపుతూ 3,139 మంది రైతులకు గత జూన్ నుంచి కౌలు నిలిపివేసింది. ఇతర రైతులకు మాదిరిగా అసైన్డ్ భూముల రైతులకు గత జూన్‌లో కౌలు రావాల్సి ఉంది. ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇవ్వలేదు. దీంతో రైతులు అల్లాడుతున్నారు. చిన్న, చిన్న కుటుంబాల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. జీవనోపాధి లేకపోవడంతో కౌలు పైనే ఆయా కుటుంబాలు ఆధారపడ్డాయి.



## మొక్కలు నాటి నిరసన

సీఎం పర్యటన సందర్భంగా వినుకొండలో చెట్ల నరికివేతపై టిడిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెట్ల నరికివేతకు వ్యతిరేకంగా మంగళవారం పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. పర్యావరణాన్ని కాపాడాలంటూ నినాదాలు చేశారు. శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో పార్టీ ఇన్‌చార్జి ఆంజనేయులు మొక్కలు నాటారు.

## తారకరత్న, అర్జునుడు కోలుకోవాలని సర్వమత ప్రార్థనలు



సినీ నటుడు, టీడీపీ నేత నందమూరి తారకరత్న, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు త్వరగా కోలుకోవాలని టీడీపీ నేత, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక ప్రార్థనలు, పూజలు నిర్వహించారు. మైలవరంలోని విఘ్నేశ్వరస్వామి దేవస్థానం, చర్చి, మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ బెంగళూరు ఆస్పత్రిలో తారకరత్న ఆరోగ్యం కుదుటపడుతోందని, విజయవాడ రమేష్ ఆసుపత్రిలో బచ్చుల అర్జునుడుకు వైద్యులు మెరుగైన సేవలు అందిస్తున్నారని అన్నారు.

**చిలకలూరిపేటలో..**

నందమూరి తారకరత్న ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని కోరుకుంటూ ముస్లిం మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో చిలకలూరిపేట పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం దువా నిర్వహించారు. ముస్లిం మతపెద్ద 'మౌలానా జునేది రియాజ్' ఈ దువా నిర్వహించారు.

## కైకలూరు మాజీ ఎమ్మెల్యే జయమంగళకు తప్పిన ప్రమాదం

మాజీ ఎమ్మెల్యే, టిడిపి కైకలూరు ఇన్‌చార్జి జయమంగళ వెంకటరమణకు పెను ప్రమాదం తప్పింది. సోమవారం ఉదయం 11 గంటల సమయంలో భీమవరం నుంచి కైకలూరు వస్తుండగా, అలపాడు పంచాయతీ పరిధిలోని సోమేశ్వరం వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వేగంగా దూసుకుపోయింది. ఎదురుగా వాహనం జయమంగళ ప్రయాణిస్తున్న కారుపైకి దూసుకురావడంతో డ్రైవర్ చాకచక్యంగా వాహనాన్ని తప్పించాడు. దీంతో త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. జయమంగళ వెంకటరమణ సురక్షితంగానే ఉన్నారు.




మచిలీపట్నంలో సమర యాత్ర

## కృష్ణాజిల్లాలోకి ప్రవేశించిన ప్రత్యేక హోదా సమరయాత్ర

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కలిగించడమే 'సమరయాత్ర' లక్ష్యమని ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలంటూ హిందూపురం నుంచి ప్రారంభమైన బస్సు యాత్ర సోమవారం మచిలీపట్నం చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## బచ్చుల అర్జునుడికి పరామర్శలు



అర్జునుడు ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీస్తున్న నెట్టెం రఘురామ్

విజయవాడ రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టిడిపి గన్నవరం ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు కుటుంబ సభ్యులను మంగళవారం పలువురు టిడిపి నాయకులు పరామర్శించారు. టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం, లింగమనేని శివరామప్రసాద్, దళితరత్న రాజేష్, అద్దేపల్లి శివ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/

అధికారంలోకి వచ్చి 45 నెలలు అయింది. ఇప్పటివరకు వైసిపి ప్రభుత్వం చేసింది ఏమిటి? ఒక్క ప్రాజెక్టు పని అయినా పూర్తయిందా? అసలు మాట్లాడే అర్హతే మీకు లేదు.
-సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే



# అవినీతికి కేరాఫ్ గోవర్ధనరెడ్డి!

- 45 నెలల పాలనలో ఒక్క పనైనా చేశావా!
- కాకాణిపై విరుచుకుపడిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

వైసీపీ అధికారంలోకి వచ్చి 45 నెలలు గడిచింది. ఇన్ని రోజులూ ఏం పొడుస్తున్నావ్ గోవర్ధన్‌రెడ్డీ? జరుగుతున్న బండేపల్లి-డేగపూడి కాలువ, సోమశిల దక్షిణ కాలువ నిర్మాణ పనులను ఎందుకు ఆపేశావు? మెగా వాటర్ ప్లాంట్ ఎందుకు నిలిపేశావు? అసలు కొత్తగా ఒక్క పనైనా మొదలుపెట్టావా? నీకు మాట్లాడే అర్హత ఉందా?' అంటూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాకాణి పనులు చేయలేరని, నోటి మాటలు ఎక్కువని విమర్శించారు. ఇటువంటి చేతగాని రాజకీయ నేతలను ఎప్పుడూ చూడలేదన్నారు. సొంత మండలం పొదలకూరును అభివృద్ధి చేయడం కాకాణికి చేతకాలేదని, తాను కండలేరు లిఫ్ట్ ఇరిగేషన్, దక్షిణ కాలువ నిర్మాణం, మెగా మినరల్ వాటర్ ప్లాంట్ వంటి అనేక పనులు చేశానని గుర్తు చేశారు. బండేపల్లి - డేగపూడి కాలువ నిర్మాణం గురించి జడ్పీ ఛైర్మన్‌గా, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కాకాణి ఎప్పుడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. 2018, మార్చిలో భూసేకరణకు రూ.10 కోట్లు, అదే ఏడాది నవంబరులో మొత్తం రూ.42.29 కోట్లు కేటాయిస్తూ అప్పటి ప్రభుత్వం జారీ చేసిన జీవోను చూపించారు. జరుగుతున్న బండేపల్లి కాలువ పనులను ఆపేసి ఇప్పుడు మళ్లీ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి కంపెనీని కాకాణి పది శాతం కమీషన్ డిమాండ్ చేస్తే తాము ఇవ్వలేమంటూ వెళ్లిపోయారని ఆరోపించారు. మంత్రిగా కాకాణి ప్రత్యేకంగా రైతులకు చేసింది ఏమిటో చెప్పాలని సవాల్ విసిరారు. 'నేను నీలాగా గుడిసెల్లో నుంచి భారీ భవనాలు కట్టుకోలేదు. మా పెద్దోళ్లు కట్టించిన ఇంట్లోనే ఉంటున్నా. నీలాగా కక్కుర్తి పడలా.. అవినీతికి పాల్పడలా.. నాకు రూ.వెయ్యి కోట్లు ఆస్తులు ఉన్నాయని ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి కోర్టు చుట్టూ తిరుగుతు న్నావు. నువ్వా.. నన్ను ప్రమాణానికి రమ్మనేది.. సిగ్గుండాలి' అంటూ విరుచుకుపడ్డారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోకి రావాలి



పర్చూరు షిరిడి సాయి ఆలయంలో పూజలు

తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు తలపెట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలంటూ ప్రత్యేక పూజలు చేశారు. పర్చూరులోని శ్రీషిర్డిసాయి బాబా ఆలయంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోడూరి శేషబ్రహ్మాచారి నేతృత్వంలో నాయకులు, కార్యర్తలు 108 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా కోటూరి శేషబ్రహ్మాచారి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలంటూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం నారా చంద్రబాబు చేస్తున్న కృషి హర్షణీయమన్నారు. యువగళం పాదయాత్రను విజయవంతం కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆయా ఆలయాల్లో మొక్కులు తీర్చుకోవటం చంద్రన్నపాలనపై ప్రజల్లో ఉన్న విశ్వాసమే దీనికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్, నా యకులు మానం హరి బాబు, మక్కెన శేఖర్‌బాబు, మామిడి పాక హరిప్రసాద్, షేక్ హుస్సేన్, కొల్లా శివరాం ప్రసాద్, కన్నెగంటి సాం బశివరావు, కూరపాటి జగన్, అ న్నవరపు శ్రీనివాసరావు, పఠాన్ సమీర్, షేక్ గౌస్‌బాషా, షేక్ ఖాజావలి, బంగారు బాబు, దాసి కిరణ్, షేక్ బషీర్, షేక్ మహబూబ్ బాషా,షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## యువగళంకు కూరపాటి సంఘీభావం



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్రకు టీడీపీ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, శంకరాపురం సర్పంచ్ కూరపాటి నారాయణ స్వామి సం ఘీభావం తెలిపారు. లోకేష్‌ను సన్మానించి పాదయాత్రలో పాల్గొన్నారు. కా ర్యక్రమంలో అశోక్, మేదరమెట్ల రాంబాబు ఉన్నారు.

## యువగళం విజయవంతం కోరుతూ పొదిలిలో పూజలు

యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని పొదిలి టీడీపీ నాయకులు 101 కొబ్బరికాయులు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక చిన్నబస్టాండ్ వద్ద ఉన్న శివాలయంలో మాజీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో పయనించాలంటే యువగళాన్ని జయప్రదం చేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ముల్లా ఖుద్దూస్, పెదబాబు, చినబాబు, గుణుపూడి భాస్కర్, డాక్టర్ స్వర్ణగీత, కాటూరి శ్రీను, హసనాబీ, మేడాసుబ్బారావు, ఠాగూర్, పొల్లానరసింహారావు, ఖాశీం, చివ్వేల మురళీ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువగళం విజయవంతం కోరుతూ పూజలు



దుర్గాంబదేవికి కొబ్బరి కాయలు కొడుతున్న టిడిపి నేతలు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దాసరి మల్లికార్జున ఆధ్వర్యంలో సీఎస్ పురం నుంచి భైరవకోనకు బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మల్లికార్జున మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావాలని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు, కనిగిరి ఎమ్మెల్యేగా డాక్టర్ ఉగ్ర కావాలని త్రిముఖ దుర్గాంబదేవికి మొక్కుకున్నట్లు తెలిపారు. అనంతరం వారంతా భైరవకోనకు బైక్‌లపై ర్యాలీగా వెళ్లారు. అక్కడ అమ్మవారు, అయ్యవార్లకు 101కొబ్బరికాయలు కొట్టి 101 నిమ్మకాయలతో దండ వేసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్రారెడ్డి, ఇండ్ల లక్ష్మయ్య, ఐటీడీపీ కోఆర్డినేటర్ మా దినేని శ్రీనువాసులు, తిరుపతయ్య, ఊర్లగంటి మాలకొండ రాయుడు, దొర రంగస్వామి, అటెల్, దొర రామలింగయ్య, సిద్దయ్య, మాలకొండయ్య, వేణు, రసూల్, జైపాల్, చెంచయ్య, ఈసీకు, మాల కొండయ్య పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు విశేష స్పందన

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు అపూర్వస్పందన లభిస్తోందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని రెడ్డిపాళెంలో జరిగిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన



రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో దినేష్‌రెడ్డి

మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక వైసీపీ పాలనను నిరసిస్తూ కుప్పం నుంచి బయలుదేరిన లోకేష్‌కు ప్రజానీకం బ్రహ్మరథం పడుతోందన్నారు. లోకేశ్ పాదయాత్రకు వెల్లువెత్తుతున్న ప్రజానీకాన్ని చూసి వైసీపీ నాయకుల గుండెల్లో వణుకు ప్రారంభమైందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌మోహన్ రెడ్డి మాటలతో మోసపోయాం

- ఐదో రోజు లోకేష్ పాదయాత్రలో రైతు కూలీలు - టిడిపి ప్రభుత్వం రాగేనే ధరలు తగ్గిస్తాం:లోకేష్



ఐదో రోజు యువగళం పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే బల్లినేని వెంకట రామారావు

ఐదో రోజు యువగళం పాదయాత్రలో భాగంగా బైరెడ్డి మండలం దేవతోటి వద్ద రైతు కూలీలతో నారా లోకేష్ మాట్లాడారు. వారి పాదయాత్రకు మంగళవారం మాజీ శాసన సభ్యులు టీడీపీ ఇంచార్జీ బల్లినేని వెంకట రామారావు పాల్గొని రైతులకు సంఘీభావంగా తన మద్దతు తెలిపారు. రైతులు లోకేష్‌తో మాట్లాడుతూ, జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని నమ్మి మోసపోయామని, ధరలు పెరిగి కూలీ డబ్బులతో కుటుంబాన్ని పోషించడం కష్టంగా ఉందని వారు చెప్పారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక పన్నుల భారం తగ్గిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

రాజధాని విషయంపై సీఎం జగన్ ప్రకటన చేయడం కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. రాజధాని డ్రామాలో ఇదొక భాగం. విశాఖలో రాజధాని పెడితేనే పెట్టుబడులు వస్తాయనుకోవడం పొరపాటు. - పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే



# టిడిపిలోకి భారీగా వలసలు

**-మాజీ ఎమ్మెల్సీ శ్రీ గుండుమల తిప్పేస్వామి**



శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా రెండు నెలలు నుంచి వైసిపి పార్టీ నుండి భారీగా వలసలు మొదలైనాయి అని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గుండుమల తిప్పేస్వామి. మడకశిర తెలుగుదేశం పార్టీ కార్యాలయం బాలాజీ నగర్లో అమరాపురం మండలం హేమావతి పంచాయతీ నుంచి నిన్న రాత్రి వైసిపి పార్టీ నుంచి ఆర్కే రమేష్, చిత్తయ్య, వెంకటేష్, హరీష్, రమేష్, రాజా, పాండప్ప, బాలకృష్ణ, ప్రతాప్ తదితరులు దాదాపుగా 20 కుటుంబాలు వైసిపి పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి మాజీ ఎమ్మెల్సీ శ్రీ గుండుమల తిప్పేస్వామి గారు పసుపు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు .



## కమలాపురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

కమలాపురం పట్టణంలో 11వ వార్డులో 'ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్న మండల టిడిపి నాయకులు. పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గం పరిధిలో 11వ వార్డులో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటి ఇంటికి వెళ్ళి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కమలాపురం ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకుని, పార్టీ ఇచ్చిన అభిప్రాయ సేకరణ పత్రంలో వివరములు సేకరించి, పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్ 9261292612కి మిస్డ్ కాల్ ఇప్పిస్తూ, రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి తెలుగుదేశం పార్టీని పుత్తా నరసింహారెడ్డిని గెలిపించాలని కోరిన తెలుగుదేశం పార్టీ మండల నాయుకులు కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాషా, జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుజ్జుల నారాయణ యాదవ్, ఐటీడీపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, లక్ష్మి నారాయణ మెరిన్ ప్రసాద్, పాల్గొన్నారు.

# తారకరత్న త్వరగా కోలుకోవాలని విశేష పూజలు

**శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయంలో అర్చన అభిషేకం విశేష పూజలు అనంతరం 101 టెంకాయల కొట్టి మొక్కుకొన్న టీడీపీ నాయకులు**



సినీ నటుడు తారక రత్న వైద్యులు అందిస్తున్న చికిత్సకు స్పందిస్తూన్నారని వార్తలు వెలువడడం దైవ కృపగా భావిస్తున్నామని అభిమానుల ప్రార్ధనలు బెంగళూర్ వైద్యులు ప్రత్యేక చొరవతో అందిస్తున్న వైద్యసేవలు శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ దగ్గరే ఉండి పర్యవేక్షించడం వంటి పలు అంశాలు తారకరత్న ఆరోగ్యం మరింత మెరుగు పడాలని శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయం లో విశేష పూజలు జరిపించడం జరిగింది.టీడీపీ మండల కన్వీనర్ రంగారెడ్డి పేర్కొన్నారు. మరింత త్వరగా మెరుగుపడి భగవంతుని కృపతో త్వరగా కోలుకోవాలని శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని వారు దైవాన్ని ప్రార్థించారు.

తారక రత్న ఆరోగ్యం బాగుండి త్వరగా కోలుకోవాలని చిలమత్తూరు మండలం చేనేపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో టీడీపీ నాయకులు పూజలు చేశారు. మహామృత్యుంజయ స్తోత్రం పాటించి 101 టెంకాయలు కొట్టి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి బేకరీ గంగాధర్, క్లస్టర్ ఇంచార్జ్ నందిషప్ప, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేంద్ర, తెలుగు మహిళా పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, బీసీ సెల్ అసెంబ్లీ అధ్యక్షుడు కొడికొండ బాలాజీ, టిఎన్ఎస్ఎఫ్ అసెంబ్లీ అధ్యక్షుడు అభిషేక్, వైస్ కన్వీనర్ రామప్ప, ఐటీడీపీ మండల కోఆర్డినేటర్ నాగరాజు, యూనిట్ ఇంచార్జ్ గంగాధర, బూత్ కన్వీనర్లు రఫీక్, లాలేపల్లి శ్రీరాములు, రాజశేఖర్, నరేష్, రహమతుల్లా, నాగరాజు యాదవ్, జయప్ప, రైతు సంఘం అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, రైతు సంఘం అసెంబ్లీ కార్యదర్శి అంజనేయులు, రైతు సంఘం మండల అధ్యక్షుడు గంగప్ప, తెలుగు యువత వేణు, మాజీ ఎంపీటీసీ శివ, మాజీ డీలర్ ముద్దన్న, నరసప్ప, చేనేపల్లి గ్రామస్తులు నాగరాజు, నారాయణప్ప, చౌడప్ప, సుబ్బన్న, మహబూబ్, శ్రీనివాసులు, మిఠాయి నారాయణప్ప, ఐటీడీపీ చాంద్ బాషా, ఎన్.జి.కె మూర్తి, ఎన్వికె రామాంజి, శెట్టిపల్లివిజయ్, అంజి, బ్రహ్మానంద రెడ్డి, తుమ్మలకుంట ఆదినారాయణప్ప, శంకరప్ప, శివన్న, మారుతి, తదితరులు పాల్గొన్నారు.



## సంఘీభావం తెలుపుతూ..

ఉపాధి,ఉద్యోగాలు లేక రోడ్డున పడిన యువత లో చైతన్యం తీసుకొచ్చే దిశగా రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర ద్వారా పర్యటించి ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూడాలని నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర లో మంగళవారం మదనపల్లి తెదేపా ఇన్చార్జ్ దొమ్మలపాటి రమేష్, యువ నాయకుడు దొమ్మలపాటి యశస్విరాజ్ లు లోకేష్ బాబు తో కలిసి నడిచారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు..



పలమనేరు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి గౌరవనీయులు శ్రీ నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్న సందర్భంగా తన వెంట నడుస్తూ సంఘీభావం తెలియజేసిన హిందూపురం పార్లమెంట్ టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షు లు పుట్టపర్తి మున్సిపల్ రెండో వార్డ్ ఇంచార్జ్ శేషు

# శ్రీకాళహస్తి నియోజకవర్గం భోనుపల్లిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం బోనపల్లి పంచాయతీలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు మాట్లాడుతూ తమ గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటూ కంచుకోటని, తమపై తప్పుడు కేసులు పెట్టి భయబ్రాంతులకు గురిచేసినా తాము సహిస్తున్నామని ముఖ్యంగా పంచాయతీలోని గిరిజనులకు వైసీపీ నాయకులు గ్రామ వెలుపల ఉన్నటువంటి మూడు ఎకరాల్లో ఉన్నటువంటి భూమిని కబ్జా చేసి వారికి మాయమాటలు చెప్పి వేరే స్థలంలో ఇండ్లు నిర్మిస్తామని వారి కడుపులు కొట్టి దాదాపు పది ఎకరాలు కబ్జా చేసి, అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలో పబ్బం గడిపే నాయకులు తమకు అన్యాయం చేశారని గిరిజనులు వారి ఆవేదనను వ్యక్తం చేశారు. చుట్టుపక్కల ఫ్యాక్టరీలు కజారియా, సిరా, గ్రీన్ ప్లే ఫ్యాక్టరీలు ఉన్నా పేద ప్రజలకు ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవని పూర్తిగా పంచాయతీలోని ప్రజలందరూ వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారని ఎన్నికల ముందు జగన్ రెడ్డి రైతే రాజు రైతే దేశానికి వెన్నెముకని ప్రగల్భాలు పలికి గిట్టుబాటు ధర కల్పించకుండా సచివాలయాల పేరుతో రైతులను వేధిస్తున్నారని, మోటార్లకు మీటర్లు అంటూ రైతులను వేధిస్తూ ఇబ్బందులు పెడుతున్న చరిత్ర జగన్ రెడ్డికే దక్కుతుందని, ఒక్క ఛాన్స్ పేరుతో ప్రజలందరినీ మోసం చేశారని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే వాటర్ ప్లాంట్, తార్ రోడ్డు నిర్మాణం, పంచాయతీలో సిమెంట్ రోడ్లు, పింఛన్లు, మరణించిన వారికి చంద్రన్న బీమా, పండుగలకు రంజాన్ తోఫా, క్రిస్మస్ తోఫా, సంక్రాంతి కానుకలు అందించిన ఘనత తెలుగు దేశానిదేనని ఆయన చెప్పారు. మండల పార్టీ అధ్యక్షులు ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, బొజ్జల సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని అప్పుడే మన పంచాయతీలో, మండలంలో, రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మాజీ సర్పంచులు దావులూరి రామానాయుడు గారు వారి సతీమణి మాజీ సర్పంచ్ దావులూరి లక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీ గంగమ్మ, బీసీ సెల్ నాయకులు రాజేంద్ర, సుబ్రహ్మణ్యం, ముని దామోదరం, చంద్రశేఖర్, శ్రీనివాసులు, ఉమాపతి, సాంబయ్య, రమేష్, మునిరత్నం నాయుడు, ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

మహిళలు హారతులతో రోడ్లపైకి వచ్చి, నాపై చూపిన అభిమానం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఉద్యోగాలు లేక అల్లాడుతున్న యువతీయువలకు బాధలు ప్రత్యక్షంగా తెలుసుకున్నాను.

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



## లోకేశ్ పాదయాత్రకు సంఘీభావం



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్రకు ముండ్లమూరు మండలం టిడిపి అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, శంకరాపురం సర్పంచ్ కూరపాటి నారాయణ స్వామి, వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. లోకేశ్‌ను సన్మానించి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శంకరాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు అశోక్, మేదరమెట్ల రాంబాబు ఉన్నారు.

## యువగళం విజయవంతం కావాలని పూజలు



టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్ర విజయవంతం కావాలని కురుపాం మండల కేంద్రంలో మంగళవారం టీడిపి నేతలు పూజలు చేపట్టారు. నియోజకవర్గ ఇన్చార్జ్ తోయక. జగధీశ్వరి శివుని అలయం లో కొబ్బరికాయలు కొట్టి తమ అభిమాన నాయకుని పై తమకున్న అభిమాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలి అని నినాదాలు చేస్తూ యువగళం పాదయాత్ర కరపత్రాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## తారకరత్న త్వరగా కోలుకోవాలి: ముస్లిం మైనార్టీ సెల్ నేతలు



చిలకలూరిపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం "దువా కార్యక్రమం" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్ద మౌలానా జునేది రియాజ్ ప్రత్యేక దువా చేశారు. నందమూరి తారకరత్న త్వరగా కోలుకోవాలని, తిరిగి తెలుగుదేశం పార్టీకి తన విస్తృతమైన సేవలు అందించాలని, ముస్లిం నేతలు ప్రార్థించడం జరిగింది.



## రైతులకు హామీ ఇచ్చిన లోకేష్

వీకోట మండల పరిధిలోని కొమ్మరమడుగు గ్రామంలో మంగళవారం నారా లోకేష్ అరటి రైతులతో మాట్లాడారు. రైతులు పడుతున్న సమసల్యలను లోకేష్ అడిగి తెలుసుకున్నారు. గిట్టుబాటు ధరలు లేకుండా ఇబ్బందులు పడుతున్నట్లు అరటి రైతులు నారా లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అరటి రైతుల సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకుంటామని నారా లోకేష్ అరటి రైతులకు హామీ ఇచ్చారు.

## సాగు,తాగు నీరివ్వాలి: టిడిపి నిరసన

గరుగుబిల్లి మండలం ఖడ్గవలస కూడలిలో టిడిపి నేతలు మంగళవారం నిరసన చేపట్టారు. తోటపల్లి ప్రాజెక్టు నుంచి పాత కుడి.ఎడమ కాలువలకు రబీ పంటలకు సాగునీరు మరియు తాగునీరు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్కేన. మధుసూదన్ రావు ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు టిడిపి ఎమ్మెల్సీ శత్రుచర్ల. విజయరామరాజు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ 2019 నుంచి పాత కుడి ఎడమ కాలువలు ఆధునికీకరణ పేరుతో నీటిని విడిచి పెట్టకుండా ఈ ప్రభుత్వము రైతులను మోసం చేస్తుందని అన్నారు. తక్షణమే పనులైన పూర్తి చేయండి లేదా సాగునీరైనా విడిచిపెట్టండి అని డిమాండ్ చేశారు.



## 20 కుటుంబాలు టిడిపిలోకి చేరిక

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిరలో నియోజకవర్గం అమరాపురం పంచాయతీ హేమావతి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టీడిపి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మంగళవారం పార్టీ కార్యాలయంలో వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. టిడిపిలోకి చేరిన వారిలో రమేష్, చిత్తయ్య, వెంకటేష్, హరీష్, రమేష్, రాజా, పాండప్ప, బాలకృష్ణ, ప్రతాప్ తదితర 20 కుటుంబాలు చేరినట్లు తెలిపారు.

## సీఎం పర్యటనకు చెట్లు నరికినందుకు టిడిపి నేతల నిరసన

వినుకొండ పట్టణంలో సీఎం పర్యటన సందర్భంగా వినుకొండ చెట్లు నరికివేతపై వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. చెట్టు నరికివేతకు వ్యతిరేకంగా పట్టణంలో టిడిపి నేతలు నిరసన తెలియజేశారు. పర్యావరణాన్ని కాపాడాలంటూ నినాదాలు చేశారు. బస్టాండ్ సెంటర్‌లో శివ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జి. వి. ఆంజనేయులు మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## చిన్నారులతో ముచ్చటించిన లోకేష్

వి కోట మండల పరిధిలోని కొమ్మరమడుగు పాఠశాల విద్యార్థులతో నారా లోకేష్ మంగళవారం మాట్లాడారు. చిన్నారులను పాదయాత్రలో పలకరించిన నారా లోకేష్, చదువు ఎలా సాగుతుంది అని నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

2003



కల్పనా చావ్లా వర్ధంతి. ఈమె ఒక ఇండియన్ - అమెరికన్ వ్యోమగామి. అంతరిక్షంలోకి వెళ్ళిన తొలి భారతీయ మహిళగా ఖ్యాతి గడించింది.



## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

### శ్రమదానం - సామాజిక బాధ్యత

కాలేజీలో చదువుకునే రోజుల్లోనే
గ్రామ యువతను ఏకం చేసి
"వినాయక సేవా సంఘం"
ప్రారంభించి శ్రమదానం ద్వారా
రంగంపేట నుంచి నారావారి పల్లెకి
మట్టి రోడ్డు మరమ్మత్తులు చేయించిన
మన చంద్రన్న.

- టి.డి.జనార్ధన్

బుధవారం, 1 ఫిబ్రవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు

## నటసార్వభౌమ





1977 సంవత్సరంలో
దానవీరశూరకర్ణ (పౌరాణికం)
అడవిరాముడు (సాంఘికం)
చాణక్య చంద్రగుప్త (చారిత్రకం)
యమగోల (సోషియో ఫాంటసీ)
వంటి నాలుగు విభిన్న తరహా
ఇండస్ట్రీ హిట్ చిత్రాలను ఒకే హీరో
ఒకే సంవత్సరం చేయటం
ఒక్క అన్నగారికే సాధ్యం.






- టి.డి.జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

# వైసీపీ నేతలు ఇసుక దోచేస్తున్నారు

ఇసుక అందుబాటులో లేక సామాన్యుడు సామాన్యులు ఇక్కట్లు పాలవుతుంటే మన ఇసుకను పొరుగు రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తూ వైసిపి నేతలు సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుకను లారీల్లో హైదరాబాద్‌కు పంపిస్తున్న అధికార పార్టీ నేతలకు కాసుల వర్షం కురుస్తున్నది. అందుకనే నేతలు బరితెగించారు. గ్రామ సచివాలయాలు, ఆర్బికేలు, ఇతర అభివృద్ధి కోసం అంటూ మండల స్థాయి అధికారులపై ఒత్తిడి చేసి అనుమతులు తీసుకుంటున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్న ఉన్నతస్థాయి అధికారులకు కిక్కురుమనక పోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎక్కడికక్కడ రాత్రిపూట తవ్వకాలు సాగిస్తూ ఇసుక దోపిడీ చేస్తున్నారు. లారీల ద్వారా తెలంగాణకు ముఖ్యంగా హైదరాబాద్ కు తరలిస్తూ లక్షల లక్షలు గడిస్తున్నారు. ఈ ఈ వ్యాపారాన్ని అడ్డుకునే ప్రయత్నం సర్కార్ చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. సూర్యాపేట జిల్లా కోదాడలో తరుచూ కేసులు నమోదు చేస్తుండడంతో అక్రమార్కుడు అక్రమార్కులు డొంక రోడ్లను ఎంచుకొని తమవపని కానిస్తున్నారు. వైసిపి పెద్దల అభయ హస్తం ఉండడంతో నేతలు ఎటువంటి భయం లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారు. పోలీసులతో పాటు ఇతర ప్రభుత్వ శాఖాధికారులు సైతం పట్టించుకోవడం మానేశారు. ఎటువంటి చర్యలు తీసుకోవద్దంటూ ప్రభుత్వ పెద్దలు ఒత్తిడి చేస్తుండటంతో అధికారులు మిన్నకుండిపోతున్నారు. నాలుగు రోజుల క్రితం మున్నేటిలో సాగుతున్న ఇసుక తవ్వకాలకు అరికట్టానికి సంబంధిత అధికారులు, పోలీసులు వెళ్లారు. వారిపై వైసీపీ నేతలు చిందులు తొక్కడం విశేషం. అంటే కాదు అసభ్య పదజాలంతో దూషించారు. ఇంత జరుగుతున్న అధికారులు, పోలీసులు నిస్సహాయంగా ఉండిపోవటం ఆశ్చర్యం కలిగించింది. అంతేగాకుండా పూర్తిగా మెత్తబడి పోయి వైసిపి నేతలను బుజ్జగిస్తూ బతిమిలాడుతూ ఇసుకను అన్ లోడ్ చేయించి లారీలను జెసిబి ని బయటికి పంపించారు. పరిస్థితిని పరిశీలిస్తే అధికారులు ఎటువంటి నిస్సహాయ స్థితిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. అధికారులు ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయ సలహా పేరుతో పోలీసులు తాత్సారం చేస్తున్నారు. తప్ప కేసు నమోదు చేయడానికి ముందుకు రావటం లేదు. దీనిని బట్టి చూస్తే వైసిపి పెద్దలు ఒత్తిడి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. టిడిపి హాయాంలో ఇసుక ఉచితంగా దొరికేది. రవాణా ఖర్చులు భరిస్తే సరి పోయేది. ఇప్పుడు ట్రాక్టర్ ఇసుక కొనాలంటే ఐదారు వేలు అవుతుంది. అంతపెట్టికొనే శక్తి లేని పేదలు సొంత అవసరాల కోసం ఒక టాక్టర్ తెచ్చుకుంటే పెద్ద నేరమై కూర్చుంటుంది. కనికరం లేకుండా కేసులు నమోదు చేసి అపరాధ రుసుము వసూలు చేస్తున్నారు. అధికారులు దోపిడి సాగిస్తున్న వైసీపీ నేతల వైపు మాత్రం వెళ్లకపోవడం గమనార్హం.

# టిడిపి అభివృద్ధి నమూనాను విచ్ఛిన్నం చేసి చిలకపలుకులా?




శ్రీనివాస ప్రసాద్

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సమగ్ర అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ నమూనాగా నిలిచింది. ప్రస్తుత ప్రభుత్వం అందుకు తిలోదకాలిచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా తలపెట్టిన పథకాలను ముందు కు తీసుకెళితే అభివృద్ధి సాధ్యమయ్యేది. టిడిపి హయాంలో పథకాలకు తిలోదకాలు ఇవ్వటంతో మూడు ప్రాంతాల అభివృద్ధి అనేది కేవలం ఎన్నికల దృష్టిలో పెట్టుకొని చేసిన నినాదం గానే భావించాల్సి వుంటుంది. ఏ ప్రాంతమైనా సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే ముందు గా తగినంత నీటి సౌకర్యం అందుబాటులో వుండాలి. సాగునీటితో పాటు పారిశ్రామిక అవసరాలకు తగినం తగా నీరు అందుబాటులో వున్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతోంది. దీని దృష్టిలో వుంచుకునే టిడిపి హయాం లో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను శరవేగంతో ముందుకు తీసుకెళ్లారు. దాదాపు 70 శాతంకు పైగా పనులు పూర్తయ్యాయి. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కావటంలో జాప్యం జరిగినప్పటికీ నీటి కొరత ఏర్పడకుండా వుండేందుకు పట్టిసీమ ప్రాజెక్ట్ ను తలపెట్టి రికార్డు సమయంలో పూర్తిచేసింది. గోదావరి నీటిని కృష్ణానదికి అనుసంధానం చేయటం ద్వారా అది కూడా జీవనదిగా మారింది.

ఫలితంగా రాయలసీమకు నీరందించేందుకు కృష్ణా నదిపై వున్న ప్రాజెక్ట్‌లు అన్నీ జలకళ సంతరించుకున్నాయి. దీని వల్ల వ్యవసాయ రంగంలో ఉత్పాదకత పెరిగింది. ప్రస్తుత ప్రభుత్వం పోలవరంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చిన పక్షంలో ఆ అభివృద్ధి మరింత ముందుకు వెళ్ళేది. కానీ రివర్స్ టెండరింగ్ పేరుతో చేపట్టిన విధానాల కారణంగా అసలుకే మోసం వచ్చింది. గోదావరి నుంచి ఉత్తరాంధ్రకు నీటిని తీసుకెళ్ళేందుకు నిర్దేశించిన ప్రాజెక్ట్‌లు సైతం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వున్నాయి. రాయలసీమ ప్రాంతంలో ఎలెక్ట్రానిక్స్, ఆటోమొబైల్ రంగాలు అభివృద్ధి పరచేందుకు టిడిపి హయాంలో ప్రణాళికలు రూపొందించి, చాలా వరకు అమలు జరిపారు. ఇప్పుడు వాటి పరిస్తితి ఏవిధంగా వుందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. కోస్తా ప్రాంతాన్ని పరిపాలనా నగరం ఏర్పాటు.విద్యా వైద్య రంగాల అభివృద్ధి, గోదావరి జిల్లాలలో ఆక్వా సాగును ప్రోత్సహించే విధంగా చర్యలు చేపట్టి అభివృద్ధి చేయాలని పలు పథకా లు అమలు పరిచారు. దానికి ప్రస్తుత ప్రభుత్వం ఏవిధంగా గండి కొట్టిందీ అందరికీ తెలిసిందే. ఉత్తరాంధ్ర ప్రాంతం లో ఐటి, ఫిన్‌టెక్‌లతో పాటు ఓడరేవుల ను అభివృద్ధి పరచాలనేది టిడిపి ప్రభు త్వం హయాంలో లక్ష్యంగా నిర్దేశించు కున్నారు. ఆ దిశగా చర్యలు చేపట్టడంతో పలు సంస్థలు విశాఖ కేంద్రంగా ఏర్పాటై వేలాదిమందికి ఉపాధి లభించింది. ఇప్పు డా సంస్థలలో చాలా వరకు ఇతర రాష్ట్రా లకు తరలి వెళ్ళాయి. అందుకు అధికార పార్టీకి చెందిన కొంత మంది పెద్దల నిర్వాకంమే కారణం అని చెప్పక తప్ప దు. ఈ విధంగా కళ్ళముందే వున్న సమగ్ర అభివృద్ధిని విచ్ఛిన్నం చేసి కొత్తగా ఏ రకమైన అభివృద్ధి సాధిస్తారో ప్రభుత్వ పెద్దలకే తెలియాలి.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



సింహం డైలాగులు సినిమాల్లోనే బాగుంటాయనే విషయం జగన్ తెలుసుకోవాలి. తల్లిని, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి నేను సింహాన్ని, సింగిల్‌గా ఉంటానని చెప్పుకోవడం హాస్యాస్పదం.

- అచ్చెన్నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు

# ప్రభుత్వ నిర్ణయాల వల్ల తీవ్రంగా నష్టపోతున్న రైతులు

### నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం

### టిడిపి అగ్రికల్చర్ స్టీరింగ్ కమిటీ

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అగ్రికల్చర్ స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. అన్నదాతల సమస్యలు పరిష్కరించాలంటూ ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి స్టీరింగ్ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు, తెలుగుదేశం పార్టీ శాసనసభా పక్ష ఉపనేత నిమ్మల రామానాయుడు, సీనియర్ నేతలు ధూళిపాళ్ల నరేంద్ర, కూన రవికుమార్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో 63 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇందులో సగానికి పైగా రైతులు వరి సేద్యం చేస్తున్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకుండా ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ధాన్యం విక్రయించిన వారంలోగా రైతులకు నగదు చెల్లించడం జరిగిందన్నారు. నేడు ధాన్యం బకాయిల చెల్లింపుల్లో నెలల తరబడి జాప్యం ఎందుకు జరుగుతోందని మండిపడ్డారు. ఈ-క్రాప్ నమోదు పేరుతో కౌలు రైతులు మద్దతు ధరకు తమ ధాన్యం అమ్ముకోకుండా దగా చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం 2020-21 ఏడాదిలో కోటి 24 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. 2021-22 ఏడాది కోటి 44 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. ధాన్యం కొనుగోలు చేసిన మూడో రోజే రైతుల అకౌంట్లలో నగదు జమచేస్తోంది. రాష్ట్రంలో మాత్రం ధాన్యం సేకరణ లక్ష్యాన్ని 37 లక్షల టన్నులకు కుదించారు. ఇప్పుడు 33 లక్షల టన్నులే సేకరిస్తామంటున్నారు.

సీఏసీపీ నివేదిక ప్రకారం దేశంలోనే రైతులకు కేంద్రం నిర్ణయించిన మద్దతు ధర కంటే తక్కువ లభించిన రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ధాన్యం రైతులను తేమ, తరుగు పేరుతో దోచుకుంటుంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు.

వ్యవసాయరంగానికి 2020-21లో రూ.20 వేల కోట్లు బడ్జెట్ కేటాయించి అందులో మూడో వంతు, అంటే రూ.7 వేల కోట్లు మాత్రమే ఖర్చుపెట్టడం రైతుల సంక్షేమం పట్ల మీకు ఏ పాటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందన్నారు 2018లో రాష్ట్రంలో మైక్రో ఇరిగేషన్ కింద రూ.1,250 కోట్లు ఖర్చు చేసి జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో నిలిచింది. నేడు అట్టడుగున ఉండటం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూసార పరీక్షలను ఎందుకు నిలిపివేసింది? సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేయడం లేదు. చంద్రబాబు హయాంలో 100శాతం సబ్సిడీపై మైక్రో న్యూట్రియంట్స్ అయిన జిప్సం, బోరాన్, జింక్ పంపిణీ



చేయగా.. నేడు పూర్తిగా నిలిపివేశారు. ఇతర పురుగుమందులు, కలుపు మందులు, గడ్డిమందులు గత ప్రభుత్వంలో 50శాతం సబ్సిడీపై అందించగా... నేడు పూర్తిగా నిలిపివేశారు. దీంతో రైతులకు పెట్టుబడి పెరిగి దిగుబడి తగ్గిందన్నారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించే యాంత్రీకరణ పథకం కింద 2018లో రూ.650 కోట్లు ఖర్చు చేయగా.. నేడు ఖర్చు పెట్టింది సున్నా. ఒక్క చిన్న స్ప్రేయర్ గాని, పట్ట గాని రైతులకు ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. చంద్రబాబు గారి హయాంలో ఏడాదికి 12 వేల ట్రాక్టర్లు రైతు రథం పథకం కింద అన్నదాతలకు అందించారు. నేడు వ్యవసాయ యాంత్రీకరణను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. వైఎస్ఆర్ జలకళ పథకాన్ని ఆర్భాటంగా ప్రారంభించి నేడు రైతుల పాలిట ప్రేతకళగా మార్చారన్నారు. వ్యవసాయరంగంలో గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను, సబ్సిడీలను ఎత్తివేసి, వేల కోట్ల ఖర్చుతో మోటార్లకు మీటర్లు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అనేక కష్టాల్లో ఉన్న రైతుల్ని పలకరించలేని దుస్థితిలో మీ వ్యవసాయ, సివిల్ సప్లై మంత్రులు ఉండటం దురదృష్టకరమన్నారు.

# నూటికి నూరు శాతం కోర్టు ధిక్కరణ



అచ్చెన్నాయుడు

రాజధాని కేసు సుప్రీం కోర్టులో ఉండగా విశాఖ రాజధాని అని జగన్ అనడం.. సైకో సీఎం అనడానికి నిదర్శనమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అన్నారు. సీఎం ఒక సైకో అని మేం ముందునుంచి చెబుతూ వస్తున్నామని, నేడు అది నూటికి నూరు పాళ్లు నిజమైందని అన్నారు. 2019 ఎన్నికలకు ముందు జగన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏకైక రాజధాని అమరావతి అని, తాను అమరావతిలోనే ఇల్లు కట్టుకున్నాను, ఎట్టి పరిస్థితుల్లోను అమరావతిని మార్చనని స్పష్టం చేశారు. ఇలా చెప్పి ఎన్నికలకు వెళ్లి గెలిచిన జగన్మోహన్ ఎన్నికల య్యాక ఆంధ్రప్రదేశ్ ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని మళ్లీ విభజన చేయాలని ప్రయత్నిస్తున్నారు. మూడు ముక్కల పేరుతో మూడు రాజధానుల డ్రామా ఆడుతున్నారు. ఈ ముఖ్యమంత్రి ప్రభుత్వంపైగానీ, వారి కుటుంబంపైగానీ, ఆయనపైగానీ సమస్య వచ్చినప్పుడు దాన్ని డైవర్ట్ చేయడానికి, పక్కదారి పట్టించడానికి రాజధాని ఇష్యూని తెరపైకి తెస్తుంటారు. రాష్ట్ర రాజధాని విషయంలో చట్టం చేసే అధికారం ప్రభుత్వానికి లేదు అని స్వయంగా హైకోర్టు చెప్పింది.



పయ్యావుల కేసవ్

ఏపీ రాజధానిపై సీఎం జగన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఏపీ రాజధాని విశాఖ అంటూ జగన్ స్పష్టం చేశారు. ఏపీ మూడు రాజధానులపై సుప్రీం కోర్టులో విచారణలో ఉన్న సమయంలోనే కాబోయే రాజధాని విశాఖకు రావాలని ఇన్వెస్టర్లను కోరారు. తాము త్వరలోనే విశాఖకు మారబోతున్నామని చెప్పాడం కోర్టు దిక్కరణే అవుతుందని టిడిపి పయ్యావుల కేశవ్ అన్నారు. సీఎం జగన్ విశాఖ రాజధాని ప్రకటన వెనుక అనేక కారణాలున్నాయన్నారు. వివేకానంద హత్య కేసులో సీబీఐ వేగం పెంచడంతో ఉన్నపళంగా సీఎం విశాఖ రాజధాని ప్రకటన, హత్య జరిగిన రోజు అవినాష్ రెడ్డి సెల్ ఫోన్లో ఎవరెవరితో మాట్లాడిన అంశం కీలకంగా మారిందన్నారు. ఆ కాల్ డేటా వివరాలు వెలుగులోకి రాకుండా ప్రజల దృష్టిని మరల్చేందుకే సీఎం విశాఖ రాజధాని ప్రకటన చేసారన్నారు. ఏపీ రాజధాని అమరావతి అని హైకోర్టు స్పష్టం చేసిందని గుర్తు చేశారు. ఈ తీర్పుపై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టు లో వేసిన అప్పీల్ పెండింగ్ లో ఉందన్నారు. ఇలాంటి సమయంలో సీఎం ప్రకటన హైకోర్టు దిక్కరణే అవుతుందన్నారు.

# తనను కాపాడుకునేందుకే సీఎం ఢిల్లీ ప్రయాణం: బీటెక్ రవి



వైఎస్ వివేకా హత్య కేసుకు సంబంధించి టీడీపీ ఎమ్మెల్సీ బిటెక్ రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎంపీ అవినాష్ రెడ్డి సీబీఐ విచారణ తరువాత కేసు కీలక మలుపు తిరగనుందని ముందే చెప్పామని ఆయన పేర్కొన్నారు. సీఎం జగన్ ఢిల్లీకి వెళ్లేది తన తమ్ముడు ఎంపీ అవినాష్ రెడ్డిని కాపాడేందుకే అనుకున్నామన్నారు. ఇప్పుడు పరిణామాలు చూస్తుంటే.. జగన్ తనను తాను కాపాడుకునేందుకే ఢిల్లీ వెలుతున్నాడని తెలుస్తోందని బిటెక్ రవి పేర్కొన్నారు. సీబీఐ తీసిన కాల్ లిస్ట్ ప్రకారం వివేకా హత్య జరిగిన రోజు ఎంపీ అవినాష్ కాల్‌లో జగన్, భారతమ్మలతో చర్చించినట్లు సీబీఐ గుర్తించినట్లు తెలుస్తోందన్నారు.

దీన్ని బట్టి చూస్తే తనను తాను కాపాడుకోవడానికే జగన్ ఢిల్లీ వెళ్లాడని తెలుస్తోందని బిటెక్ రవి పేర్కొన్నారు. అయితే పైకి గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు కోసమని చెబుతున్నా లోగుట్టు వేరే ఉందని విపక్ష నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.

# సీబిఐ గుర్తించిన నవీన్ ఎవరు? : వర్ల రామయ్య



"అవినాష్ రెడ్డి కాల్ లిస్టులో సీబీఐ గుర్తించిన నవీన్ ఎవరు? వివేకా హత్యజరిగిన రోజున అవినాశ్ రెడ్డి, నవీన్ కు ఎన్నోసార్లు ఫోన్ చేసింది నిజంకాదా? అవినాశ్ రెడ్డి ఫోన్ చేసినప్రతిసారి నవీన్ ద్వారా ఆఫోన్ ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి భారతికి వెళ్లింది నిజంకాదా అని మంగళవారం టీడిపి ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రశ్నిం చారు. జగన్‌తో మాట్లాడాలంటే, నవీన్ వద్ద ఉండే మరోఫోన్‌కి అవినాశ్ రెడ్డి కాల్ చేసింది వాస్తవం కాదా? నిన్నటినుంచి ముఖ్యమంత్రి హావభావాలు, ముఖకవళికలు కుడితిలో పడ్డ ఎలుకలా ప్రస్ఫుటంగా కనిపించాయి. నిన్న ఆయన హడావుడిగా ఢిల్లీ వెళ్లిన విధానం కూడా అనుమా నాలకు తావిస్తోంది. ఢిల్లీలో జరిగే పారిశ్రామికవేత్తలకు ముఖ్యమంత్రి హాజరుకావాల్సిన పనిలేదని అన్నారు. వివేకా హత్యకేసు నుంచి తనను, తన సతీమణిని రక్షించుకోవడానికే జగన్ రెడ్డి ఢిల్లీ యాత్ర చేపట్టారని అన్నారు. సీబీఐ ఉచ్చు మీ దంపతుల మెడకు చుట్టుకోకుండా ఉండటానికా.. కాదా ముఖ్యమంత్రి గారు? వివేకాహత్య జరిగినప్పుడు నారాసుర రక్తచరిత్ర అన్నారు. ఇప్పుడు రోజుకొకటిగా బయటికొస్తున్న వాస్తవాలతో వ్యవహారం మొత్తం జగనాసుర రక్తచరిత్రగా మారింది. వివేకా నందరెడ్డి పోస్ట్ మార్టమ్ నివేదిక చూస్తే, గొడ్డలిపోట్లకు ఎలా కట్టుకట్టారో తెలుస్తుందని అన్నారు. అదేదో సినిమాలో మాదిరి శవానికి చికిత్స చేశారు. వివేకా నందరెడ్డి శవానికి కుట్లు వేశారని, అదిహత్యని మీకు, మీ సతీమణికి తెలియదా ముఖ్య మంత్రి గారు? వివేకానందరెడ్డి తల రెండుముక్కల య్యాక కూడా ఆత్మహత్యగా చిత్రీకరించి న విధానం మీకు తెలియదా? హత్యజరిగినప్పుడు విచారణ కోసం వచ్చిన పోలీసుల్ని పక్కకు పంపించమని మీకు ఎవరు చెప్పారు. వివేకా హత్యను గుండెపోటు అనిచెప్పిన ఏ2 ఎక్క డున్నాడు? వివేకాహత్య జరిగిన తర్వాత ఎన్నిడ్రామాలు ఆడారు సీఎం ? హత్యపై సీబీఐ దర్యాప్తు కావాలని కోర్టులో పిటిషన్ వేశారని అన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

నితీష్ నా సలహాలు వినడం లేదు. అవకాశం దొరికినప్పుడల్లా చిన్నబుచ్చుతున్నాడు. నా కారుపై రాళ్లతో దాడి చేయించారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరగాలి.
- ఉపేంద్ర కుష్వాహ.బీహార్ బిజేయూ నేత



# భారత్ బడ్జెట్‌పైనే ప్రపంచం దృష్టి : మోదీ



న్యూఢిల్లీ: ప్రపంచ ఆర్థిక సంక్షోభం మధ్య, భారత బడ్జెట్ సామాన్య పౌరుల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడానికి తమ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ప్రపంచానికి ఆశా కిరణంగా ఉంటుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం అన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముందు మీడియాతో మాట్లాడిన మోదీ, ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో గుర్తింపు పొందిన స్వరాలు అన్ని వైపుల నుంచి సానుకూల సందేశాలను తీసుకువస్తున్నాయన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం సమర్పించనున్న బడ్జెట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడంతోపాటు ప్రపంచం భారతదేశం వైపు చూస్తున్న ఆశలను కూడా పెంచేలా కృషి చేస్తుందని ప్రధాని అన్నారు. "ప్రపంచం చూస్తున్న ఆశా కిరణం ప్రకాశవంతంగా ప్రకాశిస్తుంది. దీనికోసం, ఈ ఆకాంక్షలను నెరవేర్చడానికి ఆర్థికమంత్రి అన్ని ప్రయత్నాలు చేస్తారని గట్టిగా నమ్ముతున్నాను" అని మోదీ అన్నారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి తన తొలి ప్రసంగం చేస్తున్నారని కూడా ఆయన తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగం భారత రాజ్యాంగానికి గర్వకారణమని, భారత పార్లమెంటరీ వ్యవస్థకు గర్వకారణమని, మహిళలను, దేశంలోని గొప్ప గిరిజన సంప్రదాయాలను గౌరవించే అవకాశం కూడా అని మోదీ అన్నారు. గత ఆరు నుంచి ఏడు దశాబ్దాలుగా ఉద్భవించిన పార్లమెంటరీ సంప్రదాయాల ప్రకారం, ఏ రాజకీయ పార్టీకి చెందని పార్లమెంటేరియన్ మొదటిసారి సభలో మాట్లాడటం గౌరవమని, అతని/ఆమె విశ్వాసాన్ని పెంపొందించడానికి అనుకూలమైన వాతావరణం సృష్టిస్తామని ప్రధాన మంత్రి, చెప్పారు."ఇది గొప్ప మరియు ఉత్తమమైన సంప్రదాయం. పార్లమెంటును ఉద్దేశించి రాష్ట్రపతి చేసిన మొదటి ప్రసంగం ఈ క్షణం ఉత్సాహం, వెచ్చదనం మరియు శక్తితో నిండి ఉండేలా చూసుకోవడం పార్లమెంటేరియన్ల బాధ్యత. ఈ పరీక్షలో మన పార్లమెంటేరియన్లు ఉత్తీర్ణుల వుతారని నేను ఖచ్చితంగా అనుకుంటు న్నాను" అని ఆయన పేర్కొన్నారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం ఎప్పుడూ 'భారత్ ఫస్ట్, సిటీజన్స్ ఫస్ట్' అనే ఏకైక లక్ష్యంతో పనిచేస్తోందని, బడ్జెట్ సమావేశాల్లోనూ అదే స్ఫూర్తి కనిపిస్తుందని మోదీ అన్నారు.

## పార్లమెంట్ నేపథ్యంలో అఖిలపక్షం

న్యూఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముందు మంగళవారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, పార్లమెంటరీ వ్యవహారాల కేంద్ర సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులతో జరిగిన అఖిలపక్ష సమావేశం జరిగింది. పార్లమెంటు బడ్జెట్ సమావేశానికి ముందు జరిగిన అఖిలపక్ష సమావేశంలో, ప్రతిపక్షాలు రెండు అంశాలపై చర్చకు డిమాండ్ చేశాయి. గౌతమ్ అదానీ గ్రూప్ చేసిన స్టాక్ మానిప్యులేషన్, పన్ను ఎగవేత, ఫెడరల్ వ్యవస్థపై దాడి, అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ వెల్లడించిన విషయాలు, ప్రతిపక్షంలో ఉన్న గవర్నర్ల పాత్ర తదితర అంశాలను ప్రస్తావించాయి.

## లక్షద్వీప్ ఉప ఎన్నిక నిలిపివేత

న్యూఢిల్లీ: హత్యాయత్నం కేసులో లక్షద్వీప్ నియోజకవర్గ సిట్టింగ్ ఎంపీ మహ్మద్ ఫైజల్‌ను సెషన్స్ కోర్టు దోషిగా తేల్చడంతో భారత ఎన్నికల సంఘం లక్షద్వీప్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నికను ప్రకటించింది. దాంతో ఫైసల్‌పై లోక్‌సభ స్పీకర్ అనర్హత వేటు వేయడంతో లక్షద్వీప్ లోక్‌సభ నియోజకవర్గానికి ఉప ఎన్నిక ప్రక్రియను ఎన్నికల సంఘం ప్రకటించింది జరిగిన ఉప ఎన్నికను ఎన్నికల సంఘం (ఈసీ) సోమవారం నిలిపివేసింది. స్థానిక కోర్టు ఇచ్చిన తీర్పును కేరళ హైకోర్టు సస్పెండ్ చేసింది. ఫలితంగా లక్షద్వీప్ ఉప ఎన్నిక ప్రక్రియను ఎన్నికల సంఘం నిలిపివేసింది.

## 12న సోహ్నా-దౌసా స్ట్రెచ్ ప్రారంభం : మోదీ

న్యూఢిల్లీ: హర్యానాలోని సోహ్నా, రాజస్థాన్‌లోని దౌసా మధ్య సాగే మార్గం జైపూర్ వెళ్లే వారికి కూడా సహాయ పడుతుంది. 1,386-కిమీల ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నాలుగు రాష్ట్రాల్లో 500 కి.మీల విస్తరణలో దాదాపు 100శాతం పనులు పూర్తయ్యాయి. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ (ఎంఓఆర్‌టీహెచ్) ప్రకారం ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వే మొదటి దశ, సోహ్నా-దౌసా స్ట్రెచ్‌ను ఫిబ్రవరి 12న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. హర్యానాలోని సోహ్నా, రాజస్థాన్‌లోని దౌసా మధ్య సాగే మార్గం జైపూర్ వెళ్లే వారికి కూడా సౌకర్యంగా ఉంటుంది. ఫిబ్రవరి 4న ఈ స్ట్రెచ్‌ను ప్రారంభించాల్సి ఉంది.

# నేడు కేంద్ర బడ్జెట్



న్యూఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారబమయాయయి. తొలుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభల నుద్దేశించి ప్రసంగించిన తరువాత ఆర్థిక సర్వేను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. బుధవారం ఉదయం 11 గంటలకు లోకసభలో నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. గురువారం నుంచి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చ ప్రారంభమవుతుంది. ఈ ప్రసంగంపై ధన్యవాదాలు తీర్మానం పూర్తయిన తరువాతి నుంచి బడ్జెట్‌పై చర్చ మొదలవుతుంది. వివిధ శాఖలకు కేటాయింపులపై ఆయా స్థాయీ సంఘాలు అధ్యయనం చేసి నివేదికలు సమర్పించడం కోసం ఫిబ్రవరి 14 నుంచి మార్చి 12వరకు పార్లమెంట్‌కు విరామం ప్రకటిస్తారు. రెండో దఫా సమావేశాల్లో శాఖల వారీ కేటాయింపులు, ఆర్థిక బిల్లుపై చర్చలు జరుగుతాయి.

## కిడ్నాప్ కేసు దర్యాప్తుపై అసంతృప్తి: పోలీసులకు మెమో

చెన్నై: టీఎన్ డీజీపీ శైలేంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులకు మెమో జారీ చేశారు. తెన్కాసిలో జరిగిన కిడ్నాప్ కేసును పక్కదారి పట్టించడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. కిడ్నాప్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అధికారులపై చర్యలు తీసుకున్నారు. ప్రమోద్ మాధవ్ ద్వారా: తెన్కాసిలో జరిగిన కిడ్నాప్ కేసులో నగర పోలీస్ కమిషనర్లు, పోలీస్ జోన్ ఐజీలు, రేంజ్ డీఐజీలు, జిల్లా ఎస్పీలకు డీజీపీ మెమో జారీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఇన్‌స్పెక్టర్ చర్యలు తీసుకోలేదని, డీఎస్పీ మూడుసార్లు ఎస్పీని అనుమతి కోరినప్పటికీ, కిడ్నాప్‌నకు సంబంధించిన సిసి టివి వీడియో వైరల్ అయ్యే వరకు ఇవ్వ లేదని డిజిపి శైలేంద్రబాబు మెమోలో పేర్కొన్నారు.

# అమర్త్యసేన్ వాదన కరెక్టే : మమత

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సోమవారం బిర్భూమ్‌లోని బోల్పూర్‌లో నోబెల్ గ్రహీత అమర్త్యసేన్‌తో సంభాషించారు. అమర్త్యసేన్, విశ్వభారతి విశ్వవిద్యాలయాల మధ్య కొనసాగుతున్న వివాదంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సోమవారం జోక్యం చేసుకుని, నోబెల్ గ్రహీతను "అగౌరవపరిచారు" అని విశ్వవిద్యాలయ అధికారులను మందలించారు. శాంతి నికేతన్‌లోని ప్రొఫెసర్ సేన్ నివాసాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి, ఆయన ఇంటి 'ప్రతిచి' నిర్మించిన భూమికి సంబంధించిన పత్రాలను అందజేశారు. ప్రొఫెసర్ సేన్‌కు గత 24న విశ్వభారతి యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ లేఖ పంపింది. తన పూర్వీకులు లీజుకు తీసుకున్న 0.13 డెసిమల్ ఎక్కువ భూమిని సేన్ ఆక్రమించారని పేర్కొంది. సీనియర్ జిల్లా అధికారుల సమక్షంలో ఆర్థికవేత్తకు భూమి పత్రాలను అంద జేస్తూ, ఈ రికార్డులు తనకున్న 1.38 ఎకరాల భూమిపై ప్రొఫెసర్ సేన్ చేసిన వాదన సరైనదని, విశ్వవిద్యాలయ అధికారుల వాదన సరైనది కాదని రికార్డులు ఎత్తి చూపాయని ముఖ్యమంత్రి చెప్పారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరు: కార్మిక సంఘాలు

న్యూఢిల్లీ: కేంద్రం విధానాలకు వ్యతిరేకంగా ఏడాది పొడవునా ప్రచారాలను నిర్వహించాలని 10 సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు (సీటీయూ), స్వతంత్ర సెక్టోరల్ అసోసియేషన్లు, ఫెడరేషన్లు నిర్వహించిన కార్మికుల జాతీయ సదస్సు నిర్ణయించింది. కేంద్రం ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ విధానాలను కొనసాగిస్తే ఈ ఏడాది చివరిలో వివిధ రంగాల్లో సమ్మెలు చేస్తామని కార్మిక సంఘాలు హెచ్చరించాయి. నిరసనలు రాష్ట్ర, జిల్లా, ఫ్యాక్టరీ స్థాయి సమావేశాలు, రాష్ట్ర వ్యాప్త ర్యాలీలతో ప్రారంభమవుతాయి. ఆగస్టు 9, క్విట్ ఇండియా దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్త మార్చ్‌గా ముగుస్తుంది. లేబర్ కోడ్ లు, ప్రభుత్వ రంగ సంస్థల (పిఎస్‌యు) ప్రైవేటీకరణ విధానాలు, జాతీయ వనరులు, ఆస్తులు కార్పొరేట్లకు విక్రయించడం, భారత ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ మూలధనానికి లొంగదీయడం, భారత స్వావలంబన, సార్వభౌమాధికారం, స్వాతంత్ర్యానికి హాని కలిగించే విధానాలపై పోరాడాలని సమావేశం నిర్ణయించింది.

చైతన్యరథం

https://www.telugudesam.org/



"భారతీయులపై ఖలిస్థానీ అనుకూలవాదులు చేసిన దాడుల్లో ఖండిస్తున్నా. డౌన్ అండర్ ల్యాండ్‌లో హింస, విధ్వంసానికి ఆస్కారం లేదు. ఈ ఘర్షణతో నేను ఆందోళన చెందాను. ఈ సంఘటనపై పోలీసు విచారణ జరుగుతోంది. - టిమ్ వాట్స్, ఆస్ట్రేలియా ఉప విదేశాంగ మంత్రి

# పాక్ మసీదులో బాంబు పేలుడు: 73 మంది మృతి

## పెషావర్‌లో పోలీసు ప్రధాన కార్యాలయంలోనే ఘటన



పెషావర్: టెర్రరిస్టుల కార్యకలాపాలతో అట్టుడుకుతున్న పాకిస్థాన్‌లో అమాయక ప్రజలు ప్రాణాలు బలవుతున్నాయి. సోమవారం పెషావర్ మసీదు ప్రాంతంలో టెర్రరిస్టుల బాంబు పేటుడు ఘటనలో కనీసం 73 మంది మరణించారు. మరో 150మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. సోమవారం అత్యంత సున్నితమైన పాకిస్థాన్ పోలీసు ప్రధాన కార్యాలయంలోని మసీదులో జరిగిన పేలుడులో 63 మంది మరణించారు మరియు 150 మంది గాయపడ్డారు. దీనితో ప్రభుత్వం దేశాన్ని హై అలర్ట్‌లో ఉంచింది. మిలిటెన్సీ క్రమంగా పెరుగుతున్న ఆఫ్ఘన్ సరిహద్దు వెంబడి పూర్వపు గిరిజన ప్రాంతాలకు సమీపంలో, ప్రొవిన్షియల్ రాజధాని పెషావర్‌లో మధ్యాహ్నం ప్రార్థనల సమయంలో ఈ దాడి జరిగింది. శిథిలాల కింద పలువురు పోలీసులు సజీవ సమాధయ్యారని పెషావర్ పోలీసు చీఫ్ ముహమ్మద్ ఇజాజ్ ఖాన్ చెప్పారు. పేలుడు సమయంలో దాదాపు మూడు నాలుగు వందల మంది మసీదులో ఉన్నారని అంచనా. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని వెలికి తీసేందుకు రెస్క్యూ దళాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. "ఇది అత్యవసర పరిస్థితి" అని పెషావర్‌లోని ప్రధాన ఆసుపత్రి ప్రతినిధి ముహమ్మద్ అసిమ్ ఖాన్ చెప్పారు. శిథిలాల నుంచి మరిన్ని మృతదేహాలను బయటకు తీయడంతో మరణాల సంఖ్య పెరుగుతూనే ఉంది. దేశంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్న నేపథ్యంలో ఈ దాడికి బాధ్యులెవరూ ఇంతవరకూ ప్రకటించలేదు. పెషావర్‌లోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నగరంలో అత్యంత కఠినంగా నియంత్రించబడే ప్రాంతాల్లో ఒకటి. ఇంటెలిజెన్స్, ఉగ్రవాద వ్యతిరేక బ్యూరోలను కలిగి ఉంది. ప్రాంతీయ సెక్రటేరియట్ పక్కనే ఉంది. పేలుడు సంభవించిన తర్వాత తాము అత్యంత అప్రమత్తంగా ఉన్నామని దేశవ్యాప్తంగా ఉన్న ప్రొవిన్స్‌లు ప్రకటించాయి. చెక్‌పోస్టులను పెంచి అదనపు భద్రతా బలగాలను మోహరించారు. రాజధాని ఇస్లామాబాద్‌లో స్నిపర్‌లను భవనాలపై, నగర ప్రవేశ ద్వారం వద్ద మోహరించారు. పాకిస్థాన్‌ను రక్షించే బాధ్యతను నిర్వర్తించే వారిని లక్ష్యంగా చేసుకుని తీవ్రవాదులు భయాందోళనలు సృష్టించాలనుకుంటున్నారని ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. "పాకిస్థాన్‌పై పోరాడే వారు భూమిపై నుండి తుడిచిపెట్టుకుపోతార"ని ఆయన వ్యాఖ్యానించారు. బాంబు నిర్వీర్య బృందాలు ఆత్మాహుతి దాడికి పాల్పడే అవకాశాలను పరిశీలిస్తున్నాయని, మసీదులో రెండో వరుసలో ప్రార్థనలు చేస్తున్న వారి నుంచి పేలుడు సంభవించిందని అధికారులు తెలిపారు. ఇమామ్ ప్రార్థనలు ప్రారంభించిన కొన్ని సెకన్ల తర్వాత పేలుడు సంభవించిందని ప్రాణాలతో బయటపడిన పోలీసు అధికారి షాహిద్ అలీ తెలిపారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రెసిడెంట్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ ఇస్లామాబాద్‌ను సందర్శించాల్సి ఉంది. ఈ ఘటనతో ఆయన పర్యటన చివరి నిమిషంలో రద్దయింది. మంగళవారం అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ప్రతినిధి బృందం రావలసిన ఉంది.

# భారత్‌లో అదుపులో ద్రవ్యోల్బణం: ఐఎంఎఫ్ అంచనా



వాషింగ్టన్: వచ్చే మార్చి 31తో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో ద్రవ్యోల్బణం 6.8 శాతం ఉందని, ఇది వచ్చే ఆర్థిక సంవత్సరంలో 5 శాతానికి తగ్గుతుందని, ఆపై 2024లో 4 శాతానికి తగ్గుతుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) అంచనా వేసింది. ఈ అంశాన్ని ఐఎంఎఫ్ పరిశోధన విభాగం డివిజన్ చీఫ్ డేనియల్ లీగ్ మంగళవారం విలేకరులతో అన్నారు. "ఇది పాక్షికంగా సెంట్రల్ బ్యాంక్ చర్యలను ప్రతిబింబిస్తుం"దని ఆయన జోడించారు.

మంగళవారం విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ అప్‌డేట్ ప్రకారం, సుమారు 84 శాతం దేశాలు 2022 కంటే 2023లో తక్కువ హెడ్‌లైన్ (వినియోగదారుల ధరల సూచిక) ద్రవ్యోల్బణాన్ని కలిగి ఉంటాయని భావిస్తున్నారు.

## ఉద్రిక్తతలకు స్వస్తి చెప్పండి: యుఎస్ వినతి

డ్యుయిష్ వెల్లే: ఇటీవలి వారాల్లో ఇజ్రాయెల్-పాలస్తీనా ఉద్రిక్తతలు చెలరేగడంతో సోమవారం టెల్ అవీవ్‌కు వచ్చిన తర్వాత అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ శాంతియుత వాతావరణాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. "ఉద్రిక్తతలను రెచ్చగొట్టడం కంటే వాటిని శాంతింపజేయడానికి చర్యలు తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని బ్లింకెన్ ఇజ్రాయెల్ చేరుకున్న తర్వాత విలేకరులతో అన్నారు. దీర్ఘకాలిక వివాదంలో చర్చలే రెండు దేశాలకు పరిష్కారమే ఏకైక మార్గమని కూడా ఆయన అన్నారు. తూర్పు జెరూసలేంలో పాలస్తీనా ముష్కరులు ఇటీవల జరిపిన దాడులను అమెరికా ఉన్నత దౌత్యవేత్త తీవ్రంగా ఖండించారు. ఓల్డ్ సిటీ ఆఫ్ జెరూసలేం సమీపంలో గత శనివారం 13 ఏళ్ల పాలస్తీనియన్ కాల్పులు జరిపాడు. ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు.

## మంచు తుపానుతో 1000 విమానాలు రద్దు



వాషింగ్టన్: తీవ్రమైన శీతాకాలపు తుపాను కారణంగా అమెరికాలోకి వచ్చేపోయే 1,000 కంటే ఎక్కువ విమానాలు రద్దయ్యాయి. వాటిలో సగం సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ కో నుంచి వచ్చే విమానాలున్నాయి. ఫ్లైట్-ట్రాకింగ్ సర్వీస్ ఫ్లైట్ అవేర్ ప్రకారం, సాయంత్రం 6.00 గంటలకు మొత్తం 1,019 విమానాలను రద్దు చేశారు. ఈ నెల ప్రారంభంలో తక్కువ-ధర క్యారియర్ సౌత్‌వెస్ట్ ప్రతికూల వాతావరణం, పాత సాంకేతికతతో పోరాడుతున్నందున సెలవుల్లో 16,700 విమానాలను రద్దు చేసినందుకు అమెరికా ఎదురుదెబ్బను ఎదుర్కొంది.

## మే 11న కోవిడ్ ఎమర్జెన్సీ డిక్లరేషన్‌కు స్వస్తి: అమెరికా



కేసుల తగ్గిపోయిన నేపథ్యంలో మే 11న కోవిడ్-19 ఎమర్జెన్సీ ప్రకటనలను ముగిస్తామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రభుత్వం తెలిపింది. ట్రంప్ పరిపాలన 2020లో మహమ్మారి చర్యలను విధించిన దాదాపు మూడు సంవత్సరాల తర్వాత కోవిడ్ నిబంధనలకు స్వస్తి చెబుతోంది. మిలియన్ల కొద్దీ అమెరికన్లు ఉచిత టీకాలు, చికిత్సలను స్వీకరించడానికి అనుమతించింది. కేసులు తగ్గుముఖం పట్టినప్పటికీ, వ్యాధి కారణంగా ప్రతిరోజూ 500 మందికి పైగా మరణిస్తున్నారు.

## ఆర్నెల్లు అమెరికా ఆశ్రయం కోరుతున్న బోల్సోనారో



డ్యుయిష్ వెల్లే: బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో అమెరికాలో ఉండేందుకు ఆరు నెలల టూరిస్ట్ వీసా కోసం ప్రయత్నిస్తున్నారని ఆయన న్యాయవాది సోమవారం తెలిపారు. తన మద్దతుదారులు ప్రభుత్వంపై దాడి చేసినందుకు బోల్సోనారో బ్రెజిల్‌లో విచారణలో ఉన్నారు. మాజీ బ్రెజిలియన్ దేశాధినేత తన పదవీకాలం ముగిసే సమయానికి డిసెంబరు చివరిలో ఫ్లోరిడాకు వెళ్లారు. ఆయన వారసుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా ప్రమాణస్వీకారానికి కూడా హాజరు కాలేదు. ఆయన అధికారిక వ్యాపారంపై అమెరికాలో లేనందున బోల్సోనారో ప్రస్తుత వీసా మంగళవారంతో గడువు ముగియనుంది.

బోల్సోనారో ఆరు నెలల వీసాను అభ్యర్థించారని కాలిఫోర్నియాకు చెందిన న్యాయ సంస్థ తెలిపింది.

తాను జనవరి చివరి నాటికి తిరిగి రావాలని అనుకున్నానని, అయితే ఆరోగ్య కారణాల దృష్ట్యా తన బసను పొడిగించాలని ఆలోచిస్తున్నానని బోల్సోనారో చెప్పారు. బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు 2018లో కత్తి దాడిలో గాయపడ్డారు. ఈ సంఘటన నుంచి ఫ్లోరిడా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

చైతన్యరథం

పాలకూరలో పోషకాలు ఎన్నో ఉన్నాయి. పాలకూరలో ఎన్నో ఆరోగ్యకరమైన బెనిఫిట్స్ ఉన్నాయి. రోగనిరోధకశక్తి పెరుగుదలకు, ఎముకలపుష్టికి ఎంతగానో సహాయపడుతుంది. పాలకూరను మహిళల సూపర్‌ఫుడ్ అని పిలుస్తుంటారు.



https://www.telugudesam.org/

# ఎర్రకోటకు నారీ సెల్యూట్

చిన్నతనంలో టీవీలో చూసిన గణతంత్ర దినోత్సవ వేడుకలనే స్ఫూర్తిగా తీసుకుని నేడు భారత వైమానిక దళానికి సారథ్యం వహిస్తోంది తెలుగమ్మాయి. స్క్వాడ్రన్ లీడర్ సింధురెడ్డి. 'అమ్మ సహోద్యోగి భారత వాయుసేనలో ఉండేవారు. అలా అమ్మతో కలిసి బెంగళూరులో వైమానికదళం నిర్వహించే ప్రదర్శనలకు వెళ్లేదాన్ని. ఆకాశంలో విమానాల విన్యాసాలు చూసి నాకూ గాలిలో అలా విమానాలతో విన్యాసాలు చేయించాలనే ఆశ ఉండేది. ఆ కోరిక నేడిలా తీరుతోంది. వైమానిక దళంలో అడుగుపెట్టాక యుద్ధహెలికాప్టర్‌లను నడపడం గర్వంగా ఉండేది. ఈ గణతంత్ర దినోత్సవంలో పాల్గొనే అర్హతను సాధించినప్పుడు చిన్నప్పట్నుంచీ నేను చూసిన గణతంత్ర దినోత్సవ వేడుకల వీడియోలు నా కళ్లముందు మెదిలాయి. 144 మంది ఉండే ఈ బృందంలో మరో ముగ్గురు మహిళా ఆఫీసర్లు కూడా ఉన్నారు. వీరందరినీ ముందుండి నడిపించే అవకాశాన్ని అందుకోవడం ఓ మహిళగా గర్వంగా భావిస్తున్నా. దిల్లీలో ఒక డిగ్రీ ఉష్ణోగ్రతలో వేకువజామున 3 గంటలకు రిహార్సల్ చేయడం మామూలు విషయం కాదు. అయితే పరేడ్‌ని నడిపించే బాధ్యత ముందు అవేవీ గుర్తుకు రాలేదు. బెస్ట్ మార్చ్ కంటింజెంట్ ట్రోఫీ తీసుకోవాలనే లక్ష్యంతో కష్టపడ్డా' అని చెప్పింది.

### వాస్తవాలు

ఈ రంగంలోకి నేను అడుగు పెట్టేటప్పటికీ, ఇప్పటికీ పరిస్థితి మారింది. అమ్మాయిలకూ అవకాశం దిక్కుతోంది. వైమానిక దళంలో లింగ వివక్షతకు చోటు లేదు. సమాన అవకాశాలున్నాయి. ఏ రంగంలోనైనా స్థానాన్ని సంపాదించగల సత్తా మనలో ఉంది. స్పష్టంగా ఓ లక్ష్యం దిశగా అడుగులేయగలిగితే చాలు. అనుకున్నది సాధించగలం.

– సింధురెడ్డి





### ప్రశ్న సమాధానం

## మొటిమలు మళ్లీ మళ్లీ వస్తున్నాయా?

చర్మంలో విడుదలయ్యే నూనెలు, మృతకణాలు చర్మరంధ్రాలను మూసేయడం వల్ల మొటిమలు వస్తుంటాయి. టెస్టోస్టిరాన్ స్థాయిలు పెరగడం, పి-యాక్నే పరిధి పెరగడం, పీసీఓఎస్ ఉన్నా ఇవి రావడం సహజమే! కొన్నిరకాల ఆరోగ్య సమస్యలు, ఒత్తిడి, తరచూ హెల్మెట్ పెట్టుకోవడం, మేకప్ సరిగా శుభ్రం చేసుకోకపోవడం కూడా యాక్నేకి కారణాలే. చిప్స్, గ్లుటెన్ ఎక్కువగా ఉన్నవి, పాలపదార్థాలు, సోడా వంటివి బాగా తీసుకుంటున్నారేమో చూసుకోండి. ఇవి సమస్యను పెంచుతాయి. తక్కువ మొత్తంలో ఉంటే బెంజైల్ పెరాక్సైడ్, క్లైండమైసిన్, సాల్సిలిక్ యాసిడ్ ఉన్న టాపికల్ క్రీములు రాస్తే సరిపోతుంది. మధ్యస్థంగా అంటే చీముతో కూడి ఉంటే ఈ క్రీములతోపాటు ఎజిత్రోమైసిన్, డాక్సిసైక్లిన్, మినోసైక్లిన్ లాంటి ఓరల్ బయాటిక్స్ కూడా తీసుకోవాలి.

## బరువు తగ్గించే అవిసెగింజల పొడి

### హెల్దీ ఫుడ్

కావాల్సినవి: అవిసె గింజలు- అరకప్పు, సెనగపప్పు- పావుకప్పు, మినపప్పు- పావుకప్పు, ఎండుమిర్చి- పది, చింతపండు- నిమ్మకాయంత, కరివేపాకు- రెబ్బ, నూనె- చెంచా, ఉప్పు- తగినంత. తయారీ: అడుగు మందంగా ఉండే ఒక కడాయి తీసుకుని దానిలో ముందుగా సెనగపప్పుని ఎర్రగా అయ్యేంతవరకూ సన్నమంట మీద వేయించి పక్కనపెట్టుకోవాలి. తర్వాత మినపప్పు, అవిసె గింజలని విడివిడిగా వేయించుకోవాలి. చివరిగా కడాయిలో కాస్త నూనె వేసుకుని అందులో ఎండుమిర్చి, చింతపండు, కరివేపాకు వేసి వేయించుకోవాలి. అన్నీ చల్లారాక మిక్సీలో సెనగపప్పు, మినపప్పులని కలిపి మిక్సీ పట్టుకోవాలి. అవిసెగింజలని విడిగా..మరీ మెత్తగా కాకుండా మిక్సీపట్టాలి. లేదంటే అవి వేడికి గడ్డ కట్టేస్తాయి. చివరిగా ఎండుమిర్చి కూడా ఆడించుకుని ఉప్పువేసి అన్నింటినీ కలుపుకొంటే అవిసెగింజల పొడి సిద్ధం. ఈ పొడి అన్నంలోకి లేదా కూరల్లో వేసుకున్నా బాగుంటుంది. చెమ్మ లేకుండా డబ్బాలో దాచిపెడితే రెండు నెలల వరకూ నిల్వ ఉంటుంది. అవిసె గింజలు బరువుని తగ్గిస్తాయి. జుట్టు, చర్మానికి మేలు చేస్తాయి.



### హెల్ప్ డెస్క్

## కాలుష్యానికి ఆవిరి మంత్రం!

పల్లెల్లో నివసించేవాళ్లు ఎక్కువ కాలం జీవిస్తారని, క్యాన్సర్లు వచ్చే అవకాశం తక్కువని భావిస్తుంటారు. ఇందులో నిజం లేకపోలేదు. దీనికి కారణం చాలావరకు స్వచ్ఛమైన గాలే. పట్టణాల్లో కాలుష్యం ఎక్కువ. నగరాలు, మహా నగరాల్లో నివసించిన వారి ఊపిరితిత్తుల్లోని లింఫు గ్రంథుల్లో నల్లటి కాలుష్య కారకాలు ఉంటున్నట్టు శవ పరీక్షల్లో తేలింది. ఇవి రోగనిరోధక కణాలు, హానికారక సూక్ష్మక్రిములను మింగే మాక్రోఫేజస్ పనితీరును తగ్గిస్తాయి. దీంతో తరచూ శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు తలెత్తటమే కాదు క్యాన్సర్ ముప్పూ పెరుగుతుంది. కాలుష్యాన్ని తగ్గించగలిగితే దీంతో ముడిపడిన జబ్బులూ తగ్గుముఖం పడతాయి. అలాగే క్రమం తప్పకుండా ముఖానికి ఆవిరి పట్టటమూ మంచిదే. ఇది శ్వాసనాళం నుంచి కాలుష్య కారకాలు తొలగిపోయేలా చేస్తుంది. ఫలితంగా శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు తలెత్తే అవకాశమూ తగ్గుతుంది. కాబట్టి గాలి కాలుష్యం అధికంగా ఉండే చోట్ల నివసించే వారు రోజుకు ఒకట్రెండు సార్లు ముఖానికి ఆవిరి పట్టుకోవటం ఎంతైనా మంచిది.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

"సోదరుడు తారకరత్న త్వరగా కోలుకుంటున్నారు. ఇంక ఏ ప్రమాదం లేదు అనే మాట ఎంతో ఉపశమనాన్నిచ్చింది. నువ్వు దీర్ఘాయుషుతో ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటున్నాను డియర్ తారకరత్న"
- చిరంజీవి





13

'ఆర్ఆర్ఆర్' ఆస్కార్ అవార్డు సొంతం చేసుకుంటుందో లేదో తెలియాలంటే మార్చి 13 వరకు వేచి చూడాల్సిందే.



## ఇలియానాకు స్వల్ప అస్వస్థత: త్వరగా కోలుకోవాలంటున్న ఫ్యాన్స్

అగ్ర కథానాయిక ఇలియానా స్వల్ప అస్వస్థతకు గురైంది. డీహైడ్రేషన్ వల్ల ఇబ్బంది తలెత్తిందని, ఆసుపత్రిలో చికిత్స తీసుకొని కోలుకున్నానని తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా వెల్లడించింది. ముంబైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఉన్న ఫొటోల్ని షేర్ చేస్తూ 'ఇప్పటికే మూడు బ్యాగుల ఐవీ ఫ్లూయిడ్స్ ఎక్కించారు. ముగ్గురు వైద్యులు నాకు చికిత్స అందించారు. డీహైడ్రేషన్ నుంచి కాస్త కోలుకున్నా. ఇప్పుడు అంతా బాగుంది. సరైన సమయంలో చికిత్స తీసుకోవడంతో త్వరగా కోలుకున్నా. ఈ సమయంలో మీరు నాపై చూపించిన ప్రేమాభిమానాలకు. చేసిన ప్రార్థనలకు కృతజ్ఞతలు' అని పేర్కొంది. తెలుగులో ఒకప్పుడు అగ్ర కథానాయికగా వెలుగొందిన ఇలియానా కొంతకాలంగా టాలీవుడ్‌కు దూరంగా ఉంటున్నది.



## ఆశ్చర్యపరుస్తోన్న మహేశ్ సినిమా ఓటీటీ రైట్స్

మహేశ్‌బాబు ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో నటిస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తోన్న ఈ సినిమా కోసం ఫ్యాన్స్‌తో పాటు సినీ ప్రియులు భారీగా అంచనాలు పెట్టుకున్నారు. తాజాగా ఈ మూవీ గురించి ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. రూ.80 కోట్లకు నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ రైట్స్ సొంతం చేసుకుందంటున్నారు. మహేశ్‌తో పాటు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌కు కూడా ఇది తొలి పాన్ ఇండియా సినిమా అవ్వడంతో నెట్‌ఫ్లిక్స్ ఇంత భారీగా ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. దీనిపై ఇంకా అధికారిక సమాచారం రాలేదు. కానీ ఈ వార్త మాత్రం ఫిల్మ్ సర్కిల్‌లో తెగ తిరిగేస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ మూవీని ఈ ఏడాదే విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# క్రీడలు

భారత్, న్యూజిలాండ్ 3వ టి20 మ్యాచ్ ఫిబ్రవరి 1న జరగనుంది.



## పంత్‌కు సర్జరీ సక్సెస్.. ఈ వారంలోనే డిశ్చార్జ్!

క్రికెటర్ రిషబ్ పంత్ రోడ్డు ప్రమాదం నుంచి కోలుకుంటున్నాడు. ప్రస్తుతం ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తాజాగా పంత్ ఆరోగ్యంపై అభిమానులకు శుభవార్త అందింది. పంత్ ఈ వారంలో డిశ్చార్జ్ అవ్వనున్నట్లు బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. మోకాలికి జరిగిన సర్జరీ సక్సెస్ అయ్యిందని, పంత్ త్వరగా కోలుకుంటున్నట్లు చెప్పారు.

**నేటి మ్యాచ్‌లు**

ఇండియా x న్యూజిలాండ్
(సా.7.00 నుంచి)

# మూడో టీ20లో పృథ్వీ షాకు చోటు దక్కేనా?

సిరీస్ డిసైడర్ అయిన మూడో టీ20 రేపు అహ్మదాబాద్‌లో జరగనుంది. టైటిల్ పోరులో పై చేయి ఎవరు సాధిస్తారో ని నరేంద్ర మోదీ స్టేడియంలో తేలిపోనుంది. అయితే.. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, ఇషాన్ కిషన్ ఫామ్ ఆందోళన కలిగిస్తోంది. వీళ్లిద్దరూ రెండు మ్యాచుల్లోనూ విఫలమయ్యారు. దాంతో, ఇషాన్‌కు జోడీగా పృథ్వీ షాను తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది. శ్రీలంక, న్యూజిలాండ్‌పై వన్డేల్లో దుమ్మురేపిన గిల్ టీ20ల్లో మాత్రం స్థాయికి తగ్గ ప్రదర్శన చేయడం లేదు. దాంతో, ఇండోర్, లక్నోలో జరిగిన మ్యాచుల్లో కివీస్ స్పిన్నర్లను ఎదుర్కోవడంలో గిల్, ఇషాన్ తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఓపెనర్లు శుభారంభం ఇవ్వకపోవడంతో మిడిల్ ఆర్డర్‌పై ఒత్తిడి పడుతోంది. రంజీల్లో అస్సాంపై ట్రిపుల్ సెంచరీ(379) బాదిన ముంబై ఓపెనర్ పృథ్వీ షా సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. దేశవాళీలో అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడిన అతడిని మూడేళ్ల తర్వాత భారత జట్టుకు ఎంపిక చేశారు. దాంతో జాతీయ జట్టు తరఫున అతను పరుగుల వరద పారిస్తాడని అంతా అనుకున్నారు. అయితే.. తొలి రెండు మ్యాచ్‌లకు బెంచ్‌కే పరిమితం అయ్యాడు. వన్డేల్లో నిలకడగా రాణిస్తున్న గిల్‌వైపే కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ హార్దిక్ పాండ్యా మొగ్గు చూపడమే అందుకు కారణం. కానీ, గిల్ రెండు మ్యాచుల్లో 18 రన్స్ చేసి నిరాశపరిచాడు. ఇషాన్ కూడా 23 పరుగులకు పరిమితం అయ్యాడు. దాంతో ఇషాన్ ప్లేస్‌లో వికెట్ కీపర్, బ్యాటర్ జితేశ్ శర్మకు అవకాశం ఇస్తారా? అనేది తెలియాల్సి ఉంది. మూడో టీ20 రేపు సాయంత్రం ఏడు గంటలకు మొదలు కానుంది.





ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంతో తెలంగాణ లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు అన్నీ టీడిపి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలి. తెలంగాణ లో టీడిపి ఇప్పటికే ప్రబలశక్తిగా రూపుదాల్చింది.

- కంభంపాటి రమ్మోహన్ రావు, టీటీడిపి సమన్వయకర్త

LISTEN
WATCH

# వంద కోట్లు ఏమయ్యాయి? కెసిఆర్?

**- టీడిపి జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న**



తెలంగాణలో మహిళా విశ్వవిద్యాలయం ఎరాతుకు 2022 బడ్జెట్‌లో వంద కోట్ల రూపాయలు కేటాయించారు. ఇప్పటివరకు ఒక్కరూపాయి అయినా ఖర్చు చేయలేదు. ఆ వంద కోట్లు ఏమయ్యాయో ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు చెప్పాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జ్యోత్స్న మాట్లాడుతూ మహిళా యునివర్సిటీ ఏర్పాటుపై ఇప్పటివరకు బిల్లు పాస్ కాలేదన్నారు. దానికోసం ఒక ప్రత్యేక అధికారిని నియమించి ప్రక్రియ ప్రారంభించాల్సి వుంటుందని చెప్పారు. విశ్వవిద్యాలయానికి కేటాయించిన నూరుకోట్ల రూపాయలు ఎక్కడకు తరలించారని ఆమె ప్రశ్నించారు. మీ కుమార్తె లిక్కర్ స్కామ్ లో ఏమైనా పెట్టారా? అని ఆమె విమర్శించారు. ఇందుకు ప్రభుత్వంలోని పెద్దలు సిగ్గుపడాలన్నారు. కడియం శ్రీహరిగా వున్నప్పుడు మహిళా విశ్వవిద్యాలయం పై హడావుడి చేశారని చెప్పారు. తర్వాత మంత్రిగా వచ్చిన సబితా ఇంద్రారెడ్డి బడ్జెట్‌లో కేటాయింపు చేస్తున్నట్టుగా ప్రకటించి పాలాభిషేకాలు సైతం చేయించుకున్నారని ఆమె తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డలపై ప్రభుత్వమే దాడి చేస్తున్నాడని జ్యోత్స్న ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన అనంతరం 9 సంవత్సరాల కాలంలో మహిళల విద్యా, స్వావలంబన, అభివృద్ధి వంటి పదాలకు అర్థమే తెలియని వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్నారని ఆమె విమర్శించారు. 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో మహిళ, శిశు సంక్షేమం క్రింద మొదటి హామీగా చట్టసభల్లోమహిళలకు 33.3 శాతం రిజర్వేషన్‌లపై టీ ఆర్ ఎస్ ప్రభుత్వం కేంద్రం వత్తిడి తెస్తుందని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. మహిళా బ్యాంకులు, మహిళా విశ్వవిద్యాలయం, మహిళా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చారని, 2023 వచ్చినా వాటికి అతీగతీ లేదని ఆమె విమర్శించారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు చెప్పినా దున్నపోతుమీద వర్షం కురిసిన చందంగా వుందని, హామీలు, సమస్యలపై కార్యాచరణ లేదన్నారు.

తెలంగాణ రాష్ట్రం విద్యార్థుల త్యాగాలతో ఏర్పాటయిందని జ్యోత్స్న చెప్పారు. రాష్ట్రప్రభుత్వం విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తున్నదని ఆమె ఆరోపించారు. రాష్ట్రబడ్జెట్‌లో 7 శాతం కంటే తక్కువనిధులు విద్యారంగానికి కేటాయిస్తున్నారని ఆమె తెలిపారు. బాలికా విద్యా కోసం కొత్తగా ఒక్క సంస్థ కూడా స్థాపించలేదన్నారు. రాష్ట్రంలోని 8,980 పాటశాలల్లో మారుడుదొడ్లు లేవని చెప్పారు. 70 పాటశాలల్లో కంప్యూటర్ లు లేవు. నలుగురు ఉండాల్సిన బాలికా వసతి గృహాలలో 7 నుంచి 10 మంది వరకు వుంచుతున్నారని ఆమె వివరించారు. తొమ్మిది సంవత్సరాల కాలంలో విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించారని, ఫలితంగా తెలంగాణ దేశంలోనే క్రింది నుంచి 7వ స్థానంలో వున్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

టిడిపి హయాంలోనే మొదటిసారిగా మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు, బస్సు కండక్టర్ ఉద్యోగాలు, ప్రతిరంగంలోనూ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత కలిందారని జ్యోత్స్న వివరించారు. గురువులు అంటే బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి ఏమాత్రం గౌరవం లేదని చెప్పారు. మహిళలకు భద్రత కరవయిందన్నారు. విద్యా వైద్య సౌకర్యాలు లేవు, ఆర్థిక స్వావలంబన లేదు, సుబ్బా వడ్డీ రుణాలు లేవు. అయినా మద్యం ఎరులై పారుతున్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న బడ్జెట్ సమావేశాలలో మహిళా విశ్వవిద్యాలయం బిల్లు పెట్టాలని, మహిళా సంక్షేమ బోర్డు, బ్యాంకులు ఏర్పాటు చేయాలని టిడిపి డిమాండ్ చేస్తున్నట్టు ఆమె చెప్పారు. విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు బుగిడి అనూప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## టీటీడీపీ మీడియా కో-ఆర్డినేటర్‌గా బియ్యని సురేష్

టీటిడిపి రాష్ట్ర మీడియా వ్యవహారాల కో-ఆర్డినేటర్‌గా బియ్యని సురేష్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం టీటీడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సురేష్‌కు నియామక ఉత్తర్వులను అందజేశారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన బియ్యని సురేష్ సీనియర్ జర్నలిస్ట్, న్యాయవాది. గత 25 సంవత్సరాలుగా పలు పత్రికల్లో వివిధ హెూదాలల్లో విధులు నిర్వర్తించారు.

**అందరి సహకారంతో బాధ్యతలు నిర్వర్తిస్తా: సురేష్**

తెలంగాణ తెలుగుదేశం పార్టీ మీడియా కో-ఆర్డినేటర్ గా తనను నియమించినందుకు పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ నాయకులు అందరి సహకారంతో అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. టిడిపి కార్యక్రమాలను టిటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశానుసారం ఎప్పటికప్పుడు మీడియా సహకారంతో ప్రజల్లోకి తీసుకువెళ్లాడానికి కృషి చేస్తానని సురేష్ తెలిపారు.

## టిడిపితోనే తెలంగాణ అభివృద్ధి

**-పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు**
**-నాగిరెడ్డి పల్లె ఎస్టీ గురుకుల ఆశ్రమ పాఠశాల సందర్శన**



తెలుగుదేశం పాలనలోనే తెలంగాణ అన్నిరంగాల్లో గణనీయంగా అభివృద్ధి చెందిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు తెలిపారు. మంగళవారం కొడంగల్ నియోజకవర్గ పర్యటన సందర్భంగా స్థానిక నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బక్కని నర్సింహులు మాట్లాడుతూ ఎన్టీఆర్, చంద్రబాబు పాలనలో జరిగిన అభివృద్ధి నభూతో నభవిష్యత్ గా పేర్కొన్నారు. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, జోగిని వ్యవస్థ రూపుమాపడం, ఆడబిడ్డలకు ఆస్తిహక్కు, మాండలిక వ్యవస్థ ఏర్పాటు, సింగిల్ విండో సిస్టమ్ ద్వారా ఎన్టీఆర్ విప్లవాత్మక సంస్కరణలకు నాంది పలికితే, విద్యా వైద్య ఉపాధి, పారిశ్రామిక రంగాలను ఇతోధికంగా అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు.

చంద్రబాబు నెలకొల్పినన్ని పాఠశాలలు, కాలేజీలు, ఆసుపత్రులు, పరిశ్రమలు మున్నెన్నడూ లేదని అన్నారు. రైతులు, రైతుకూలీలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమంతో పాటు, మహిళా సాధికారతకు, యువత స్వావలంబనకు టిడిపి ఎంతో కృషి చేసిందంటూ, తెలంగాణలో అడుగడుగునా తెలుగుదేశం అభివృద్ధి ముద్ర కనిపిస్తుందన్నారు. రాష్ట్రం విడిపోయాక ప్రగతి కుంటుపడిందని, అన్నివర్గాల ప్రజల్లో అశాంతి నెలకొందని ఆవేదన చెందారు. టిడిపి చేసిన అభివృద్ధిని, ప్రస్తుత అధోగతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి నేతలు బాలకిశోర్ యాదవ్, రాములు యాదవ్, డికె రాములు, జె బాల్ రెడ్డి, శాంతకుమారన్, బుచ్చిరెడ్డి, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కొడంగల్ ఎస్టీ పాఠశాల సందర్శన:** ఈ పర్యటన సందర్భంగా కొడంగల్ నియోజకర్గం నాగిరెడ్డిపల్లెలో ఎస్టీ గురుకుల ఆశ్రమ పాఠశాలను బక్కని నర్సింహులు సందర్శించారు. 2001లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేసిన ఈ పాఠశాల విద్యార్థులు ప్రతి ఏటా నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గురుకులంలో వసతుల గురించి, ఆహారం గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.

## కాసానికి మాతృ వియోగం

తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ మాతృ మూర్తి కౌసల్య(93) మంగళవారం మృతి చెందారు. వృద్ధాప్య ఆరోగ్య సమస్యలతో ఆమె గత నెల రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రేపు బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు కాసాని జ్ఞానేశ్వర్ స్వగ్రామం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి లో కౌసల్య అంత్యక్రియలు నిర్వహిస్తారు. ఈ మేరకు ఏర్పాట్లు చేపడుతున్నారు. కాసాని జ్ఞానేశ్వర్ తల్లి కౌసల్య బాచుపల్లి సర్పంచ్ గా బాధ్యతలు నిర్వర్తించారు. మాతృమూర్తిని కోల్పోయిన తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ కు ఆ పార్టీ నాయకులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

# యువగళంలో ఉరకలేస్తున్న ఉత్సాహం



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు రోజురోజుకూ స్పందన పెరుగుతూ వస్తోంది. దారిపొడవునా అన్నివర్గాల ప్రజలను లోకేష్ చిరునవ్వుతో పలకరిస్తూ వారి కష్టాసుఖాలను అడిగి తెలుసుకుంటున్నారు. అడుగడుగునా మహిళలు హారతులిస్తూ నీరాజనాలు పలుకుతున్నారు. సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంలో ప్రతిరోజు ఉదయం పాదయాత్ర ప్రారంభానికి ముందు తనని కలవడానికి వచ్చిన ప్రజలు, అభిమానులు, కార్యకర్తల్ని నిరాశపర్చకుండా ఓపిగ్గా



వారిని కలిసి సెల్ఫీలు దిగుతున్నారు. అనంతరం ఉదయం 9గంటలకు యువగళం 5వరోజు పాదయాత్ర పలమనేరు నియోజకవర్గం వి.కోట మండలం కృష్ణాపురం టోల్ గేట్ సమీపంలోని క్యాంపు నుంచి ప్రారంభమైంది. దారిపొడవునా యువకులు లోకేష్ కు



మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో డ్యాన్సులు చేస్తూ కేరింతలు కొడుతూ స్వాగతం పలికారు. ఆరేళ్ల బాలుడి నుంచి వృద్ధుల వరకు తనకోసం వేచిచూస్తున్న వారి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ వారు చెప్పేది వింటున్నారు. కొమ్మిరిమడుగులో అరటి రైతులను కలిసి వారి బాధలు విన్నారు. పాఠశాల విద్యార్థులను



పలకరించి బాగా చదుకోవాలని చెప్పి ముందుకుసాగారు. పాదయాత్రలో యువనేతతో కలిసి అడుగులు వేసేందుకు వస్తున్న టిడిపి నేతలు ఆయన స్పీడ్ ను అందుకోలేక



కొద్దిదూరం నడిచాక వెనకబడిపోతున్నారు. 5రోజులైనా ఏమాత్రం అలుపుసొలపూ లేకుండా రెట్టించిన ఉత్సాహంతో యువనేత ముందుకు సాగుతున్న తీరు అందరినీ ఆశ్చర్యచకితుల్ని చేస్తోంది. బైరెడ్డి మండలం దేవతోటి వద్ద వరినాట్లు వేసే రైతు కూలీ మహిళలతో లోకేష్ కొద్దిసేపు మాటకలిపి వారి కష్టనష్టాలను తెలుసుకున్నారు. ఎన్నడూ లేనంతగా నిత్యవసర ధరలు, గ్యాస్ ధరలు పెంచారని, కూలీ డబ్బులతో కుటుంబాన్ని పోషించడం కష్టంగా మారిందని వాపోయారు. ఇంటి



పట్టాల కోసం ఎన్ని అర్జీలు ఇచ్చినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు వర్షమొస్తే నీళ్ళు కారే ఇళ్లలో జీవనం తలదాచుకుని ఉంటున్నామని ఆవేదన చెందారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత పన్నుల భారం తగ్గించి, ఇళ్లు నిర్మించి ఇస్తామని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. కస్తూరినగర్ లో సుబ్రమ్మాణ్యం అనే సపోటాలు అమ్మే చిరువ్యాపారిని లోకేష్ పలకరించినపుడు బిటెక్ చదివిన తమ కుమారుడికి



ఉద్యోగం లేక తనతోపాటు సపోటా అమ్ముకుంటున్నాడని వాపోయారు. కొమ్మరిమడుగులో చిన్నరామప్ప అనే 80ఏళ్ల వృద్ధుడు లోకేష్ ను కలిశారు. పెన్షన్ ఇవ్వాలని అడిగితే నీకు ఇవ్వం, దిక్కున్నచోట చెప్పకో పో అంటున్నారని కన్నీళ్ల పర్యంతమయ్యారు.

**సరస్వతి, వ్యవసాయ కూలీ (బైరెడ్డి పల్లి మండలం, దేవకోటి)**



నిత్యవసర ధరలు గతం కంటే రెట్టింపయ్యాయి. చేసుకున్న కూలీ సరుకులు కొనేందుకు సరిపోవడంలేదు. ఇక మిగిలించుకునేది ఎక్కడ? రూ.75 ఉన్న నూనె రూ.175కి పెరిగింది. ఒకప్పుడు సిలిండర్ పై అన్నం వండుకునే వాళ్లం. పెరిగిన గ్యాస్ ధరల దెబ్బకి ఇప్పుడు కట్టెలపొయ్యికి మారాం. రైతులకు ఆదాయం లేక కూలీల రేట్లు కూడా తగ్గించారు.





**ప్రమీల, వ్యవసాయ కూలీ (బైరెడ్డి పల్లి మండలం, దేవకోటి)**

వానొస్తే మా ఇల్లు చెరువును తలపిస్తుంది. కారకుండా బిందెలు, బకెట్లు పెట్టి పెట్టాల్సి వస్తోంది. ఇంటి పట్టా కోసం ఎన్నోసార్లు అర్జీలు ఇచ్చాం. పట్టించుకున్న నాథుడు లేడు. స్కూలు పిల్లలకు గతంలో యూనిఫాం కుట్టించి ఇచ్చే వాళ్లు. కానీ ఇప్పుడు మెటీరియల్ ఇచ్చి మీరే కుట్టించుకోమని అంటున్నారు. ఆడపిల్లలకు కుట్టుకూలీ రూ.750 అవుతోంది. నా ముగ్గురు పిల్లలకు



కుట్టించాలంటే రూ.2వేలు దాటిపోతోంది. చంద్రబాబు ఉన్నప్పుడు పాలన బాగుంది.

**సుబ్రమ్మాణ్యం (సపోటా చిరు వ్యాపారి, కస్తూరి నగర్, వికోట మండలం)**

నేను రైతుల దగ్గర నుండి సపోటాలు కొనుగోలు చేసి



రోడ్డు పక్కన విక్రయించుకుంటాను. నేను, నా భార్య, నా కొడుకు ముగ్గురు కలిసి అమ్మితే రోజుకు రూ.500 వస్తాయి. నా కొడుకు బీటెక్ పూర్త చేసి ఏడాది అయింది. ఉద్యోగం లేక మాతోనే సపోటాలు అమ్మడానికి వస్తాడు. నాకు ఇల్లు కూడా లేదు. అడిగితే నీకెందుకు ఇవ్వాలని బెదిరిస్తున్నారు. టీడీపీ గెలిస్తే మాకు ఇల్లు నిర్మిస్తారని నమ్మకం ఉంది.

**వి.చిన్నరామప్ప ( వి.కోట మండలం, కొమ్మరిమడుగు)**

నేను 80 ఏళ్ల వృద్ధుడిని. నాకు ప్రభుత్వం ఎందుకు పెన్షన్ ఇవ్వదని ప్రశ్నిస్తే నాపైనా కేసు పెడతామని



బెదిరిస్తున్నారు. మీకు ఇవ్వం ఏం చేసుకుంటావో చేస్కో పో అన్నారు. గ్రామాల్లో వైసీపీ దౌర్జన్యం ఎక్కువైంది. ఇంతటి అరాచకం నా జీవితంలో చూడలేదు.

